# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

ఆదివారం

08.03.2026


## శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి మరియు అభయాంజనేయ దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని (ఏపీ హౌసింగ్ బోర్డ్ కాలనీ) లో ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి సహిత కామాక్షి సమేత, పశుపతి నాథ శ్రీ విజయ గణపతి అభయాంజనేయ దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ఆ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు....ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలు మరియు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు....అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మరియు అర్చకులు లిమాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు....ఈ కార్యక్రమంలో ఎరువ వెంకటరమణ, శ్రీనివాస్ రెడ్డి రామచంద్రరావు, జగన్, ప్రేమ్ కుమార్ ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు....



# బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పండుగలకు అసలైన గుర్తింపు, గౌరవం

**- నేటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉనికిని కోల్పోతున్న పండుగలు.**

**- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**







**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

ఈరోజు 129 – సూరారం డివిజన్ టీఎస్ఐఐసీ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నందు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ డిప్యూటీ సీఎం మహమూద్ అలీ , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అన్ని మతాలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తూ రంజాన్ తోఫా, బతుకమ్మ చీరలు, క్రిస్మస్ గిఫ్ట్ లతో ప్రజా రంజక పాలన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వానిదయితే, పండుగలను విస్మరిస్తూ బడ్జెట్లో కనీస కేటాయింపులు లేకుండా ప్రజలను గోస పెడుతున్న ప్రజా కంఠక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. రంజాన్ మాసం అనేది ఆత్మపరిశుద్ధి, సహనం, దానం మరియు సోదరభావానికి ప్రతీక అని అన్నారు. ఉపవాస దీక్ష ద్వారా మనిషి తనలోని మంచితనాన్ని పెంపొందించుకుంటాడని, సమాజంలో ప్రేమ, ఐక్యత పెరగాలని ఈ పవిత్ర మాసం మనకు సందేశం ఇస్తుందని తెలిపారు.ఈ ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అందరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో



పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సోదరులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సేవ కోసం మరింత కృషి చేస్తా

**- మున్సిపల్ కౌన్సిలర్ ఇర్షాద్**

**తాండూరు, మార్చి 7 నీలగిరి వార్త :**

ప్రజల సేవ కోసం మరింత కృషి చేస్తానని తాండూరు మున్సిపల్ కౌన్సిలర్ ఇర్షాద్ అన్నారు. శనివారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దీపా నర్సింలు బిఆర్ఎస్ పార్టీకి చెందిన మొత్తం 12 మంది మున్సిపల్ కౌన్సిలర్లను సన్మానం చేశారు. సన్మానం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ గౌరవాన్ని ఇచ్చిన దీపా నర్సింలుకి, బిఆర్ఎస్ పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల సేవ కోసం మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## పెన్షనర్ల సామాజిక సేవ అభినందనీయం

- వైద్యం వ్యాపారం లా కాకుండా సేవా దృక్పథంతో చూడాలి.....
- పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం......

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 07**

మునగాల:సమాజానికి తమ వంతుగా సేవ చేయాలనే తపనతో కోదాడ ప్రాంత ప్రజలకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య స్థానిక 19వ వార్డు కౌన్సిలర్ కోటిరెడ్డిలతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్య, వైద్యం వ్యాపారంలా మారి సామాన్యుడికి అందుబాటులో లేని ఈ రోజుల్లో కార్పొరేట్ వైద్యులచే వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి కోదాడ ప్రాంత ప్రజలకు సేవ చేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.వైద్యో నారాయణో హరి వైద్యాన్ని వ్యాపారంలా కాకుండా సేవా దృక్పథంతో చూడాలన్నారు. కాగా ఈ హెల్త్ క్యాంప్‌లో సుమారు 300 మంది రోగులు పాల్గొని తమ ఆరోగ్య సమస్యలపై వైద్యులను సంప్రదించారు. ఈ సందర్భంగా వైద్యులు అభిషేక్ బార్లీ, కార్తీక్ కృష్ణ,అనిల్ చంద్ర, వల్ల రాకేష్ రెడ్డి వైద్య బృందం సభ్యులను శాలువా, మెమొంటాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, సూర్యాపేట జిల్లాఅధ్యక్షులు బొల్లు రాంబాబు, కోదాడ యూనిట్ కార్యదర్శి రఘువర ప్రసాద్, జానయ్య ఎస్ దాని భ్రమరాంబా బిక్షం వెంకటరెడ్డి, శంబయ్య, రవీంద్రనాథ్ ఠాగూర్ విద్యాసాగర్, జగన్మోహన్ రావు,బాలేమియా, గురవయ్య, సత్యనారాయణ, నర్సిరెడ్డి, లక్ష్మీ నరసయ్య, హాసన్ జానీ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.








# వడ్డే ఓబన్న జీవితాన్ని పాఠ్యాంశంగా బోధించాలి

**- హయత్ నగర్ లో ఓబన్న విగ్రహావిష్కరణ**

**హయత్ నగర్ నీలగిరి వార్త ,( మార్చి 7 ):**

స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న జీవితాన్ని పాఠ్యాంశంగా చేర్చి విద్యార్థులకు బోధించాలని వడ్డేర సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు కోరారు. కాలానుగుణంగా వడ్డెరలు అన్ని రంగాల్లో రాణించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సెక్రెటరీ ఎత్తరి భీమ్ రాజ్ పిలుపునిచ్చారు. శనివారం హయత్ నగర్ బస్టాండ్ సమీపంలో ప్రతిష్ఠించిన వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ... వడ్డే ఓబన్న స్వాతంత్ర్య పోరాటంలో విరోచితంగా పోరాడిన నాయకుడని అన్నారు. ఓబన్న ఒక కులానికి పరిమిత మైన వ్యక్తి కాదని, అణగారిన వర్గాల ప్రజలకు స్ఫూర్తినీయుడని కొనియాడారు. వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తిని నేటి యువతరం అవర్చుకోవాలని పిలుపునిచ్చారు. మాజీ కార్పొరేటర్లు సామ తిరుమలరెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, టిపిసిసి సెక్రటరీ గజ్జి భాస్కర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు భాస్కర్ సాగర్, తెలుగుదేశం పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు నక్క రంజిత్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రవీందర్ గౌడ్, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగౌని రవీందర్ గౌడ్, నాయకులు పారంద స్వామి, ఎర్ర రవీందర్, మెకాసు మారీ రవి, కృష్ణయ్య, శివకుమార్, సదానందం, నరసింహ, లక్ష్మణ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.





# అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళలకు శాలువతో సన్మానించిన

- ప్రధానోపాధ్యాయులు అనంతపల్లి సర్పంచ్ చిలుక బాబు ప్రధానోపాధ్యాయులు ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం అనంతపల్లి గ్రామంలో మండల పరిషత్ పాఠశాల లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం రోజున అనంతపల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రేమ్ సాగర్, మరియు గ్రామ సర్పంచ్ చిలుక బాబు, ఉపాధ్యాయులు గార్లు మహిళలకు సాల్వతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వైష్ణవి ఆశ వర్కర్ యశోద అంగన్వాడి టీచర్ బైరిలత విఓ లు జె పద్మ కే రేణుక ఐతం లత అయితం లక్ష్మి అనుష టీచర్ పాల్గొనడం జరిగింది







# ఘనంగా గాంధీజీ లో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**- స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం**

**-చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు**

చండూరు( నాంపల్లి)

నీలగిరి వార్తా ప్రతినిధి: మార్చి 7 :

విద్యార్థులకు స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవంను నిర్వహించినట్లు నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు, చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. శనివారం నాంపల్లి గాంధీజీ విద్యాసంస్థలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఒక్కరోజు పాలనలో విద్యార్థులు నాయకులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకున్నారని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు లుగా పెద్ద కాన్వాయ్ గా నాంపల్లి పట్టణ వీధుల్లో తిరుగుతూ... ప్రజలను పలకరించడంతో నిజంగా ముఖ్యమంత్రి మరియు మంత్రులు నాంపల్లి కి వచ్చారా అన్నట్లుగా ప్రజలందరూ ఎంతో ఆసక్తితో తిలకించారు. అంగడి బజార్లో తెలంగాణ తల్లికి, చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, డీఈవో, ఎంఈఓ లుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. పాఠశాల ఆవరణలో నిర్వహించిన మాక్ అసెంబ్లీ విద్యార్థులను ఎంతగానో ఆకర్షించింది. స్వపరిపాలన దినోత్సవంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన



అధికారులకు, ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ స్వపరిపాలన దినోత్సవం లో సీఎంగా కర్నాటి కార్తీక్, డిప్యూటీ సీఎం వీ. ధనుష్, పి. వైష్ణవి, శాసనసభ స్పీకర్ గా కర్నాటి భువన, రాష్ట్ర గవర్నర్ కే. భవ్య శ్రీ, మాజీ సీఎం కేసీఆర్ గా వి.చరణ్, మంత్రులుగా ఎం.డి. సుహాన, వి శ్రీజ, డి శ్రీజ, ఎన్. అక్షిత, కె. నికిత, డి రాజేశ్వరి, రూప శ్రీ, ఏ.వర్షిని ,ఎం.రమ్య, ఎమ్మెల్యేగా ఏ. అరవిందు, ఎం. యశ్వంతు, చరణ్ రెడ్డి, బి. శివ, కలెక్టర్ గా కే.సంధ్య, డీఈవోగా ఎన్. సాయి హర్షిత, ఎమ్మార్వో ఈ అభిలాష్, కరస్పాండెంటుగా కె.రోహిత్, హెచ్ఎం గా ఏ. అఖిల్, తమ తమ పాత్రలను పోషించారు. ఈకార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్స్ సామల వెంకటేశం, చిలుకూరి రామేశ్వరి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

శనివారం వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఎల్లంద గ్రామంలో మహమ్మద్ చోటు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ , వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కె.ఆర్. నాగరాజు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్‌లో పాల్గొని పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం సహనం, త్యాగం, సేవా భావం, దాతృత్వం సోదరభావానికి ప్రతీక అని వారు పేర్కొన్నారు. ఈ పవిత్ర మాసం మనలో మానవత్వం , పరస్పర గౌరవం ఐక్యతా భావాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. అన్ని మతాల ప్రజలు పరస్పర ప్రేమాభిమానాలతో కలిసి జీవించాల్సిన అవసరం ఉందని, అదే సమాజానికి బలమని వారు తెలియజేసారు. అలాగే దేశం రాష్ట్రంలో శాంతి, సామరస్య వాతావరణం నెలకొని ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన చైర్పర్సన్ పున్న శైలజ

దేవరకొండ నీలగిరి వార్త

స్త్రీ లేనిదే సృష్టి లేదు సృష్టికి మూలం స్త్రీ ఆలీగా తల్లిగా చెల్లిగా అనేక పాత్రలలో స్త్రీలు ఆయా పాత్రలను పోషిస్తున్నారు. ప్రతి పురుషుని వెనక స్త్రీలు ఉంటారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళల యొక్క ఖ్యాతి కీర్తి పై ఆమె మాటలలో ఏ రంగంలోనైనా నేడు పురుషులతో సమానంగా స్త్రీలు రాణిస్తున్నారు. ఒకనాడు ఆడబిడ్డ పుడితే పురిటిలోనే వద్దనుకునే రోజుల నుండి నేడు ఆడబిడ్డ పుడితే ఇంటికి మహాలక్ష్మి వచ్చింది అంటూ సంబరాలు జరుపుకుంటున్న తరుణం వచ్చింది. ఆడబిడ్డల చదువుకు దూరం చేస్తూ వ్యత్యాసాలు చూపించే రోజుల నుండి నేడు సమానత్వాన్ని చూపిస్తున్నారు. అందుకు మహిళ లోకం గర్వంగా సగర్వంగా జాతి మొత్తానికి చెప్పుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నేను పుట్టినప్పుడు ఆడబిడ్డను కన్నానన్న మా తండ్రి నన్ను చూడడానికి రాలేదంట. ఆ తదనంతరం మా నాన్న నన్ను ఎంతో ప్రేమగా మగ వాళ్లకు ధీటుగా నన్ను పెంచి పెద్ద చేశారు. ఆ సమయంలో మనస్సు శిథిలమైన నా జననం మా నాన్న అమ్మ తో పాటు మా కుటుంబ సభ్యులు సైతం నా జననం కీర్తింప చేసింది. ఆడబిడ్డ ఎవరికి బరువు కాదని నిరూపిస్తూ నేడు మహిళలు అనుకున్న లక్ష్యాలను చేరవేయడం కోసం శ్రమిస్తూనే విజయాల వైపు అడుగులు వేస్తున్నారు. తాను దేవరకొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా ఎన్నిక కాబడినప్పటికీ తన తోటి మహిళలు సైతం ఆయా రంగాలలో రాణించడానికి ప్రయత్నిస్తూ కాలంతో పరిగెడుతున్నారు .ఏ మహిళా సైతం నిరుత్సాహం కోల్పోవద్దు అవకాశాలను అందిపుచ్చుకొని విజయాల వైపు అడుగులు వేసినప్పుడు మాత్రమే మహిళలు శిఖర అగ్రమున నిలుస్తారు అన్నది నగ్న సత్యం. మహిళలకు అన్ని రంగాలలో సముచిత్తమైనటువంటి ప్రాధాన్యత ఇస్తున్నప్పటికీ అందుకోవాల్సినటువంటి అవకాశాలను అందుకోలేకపోతున్నారని వాటికి కారణాలను వెతుక్కునే కన్నా మన వంతుగా మనం కృషి చేయాలని , ఏ ఒక్కరోజు తో ఈ మున్సిపల్ పీఠాన్ని ఎక్కలేదని తన వెనక తన భర్త ఎమ్మెల్యే బాలు నాయక్ తనను ప్రోత్సహించారని ఆమె తెలిపారు. మహిళల విద్యా ప్రాముఖ్యతను తెలియజేస్తూ లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్రను ఏర్పాటు చేసి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించా నని తెలిపారు. మహిళలు ఆర్థిక స్వాలంబన దిశగా అడుగులు వేయడానికి వారికి వచ్చే అడ్డంకులను ఛేదించుకొని ముందుకు



రావాలని తెలిపారు .ఈ సందర్భంగా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లను సన్మానం వాసవి క్లాత్ స్టోర్ యజమానులు దండు శరత్ బాబు దండు వాసు

నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్

షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వం, కౌన్సిలర్లు మురళీమోహన్ అప్పి,లక్ష్మి ప్రసన్న వేణు గోపాల్ , అగ్గనూర్ విశాల విశ్వం ,రఘునాథ యాదవ్,కిషోర్, ముబారక్ అలీ ఖాన్,,లకు స్థానిక వాసవి కాత్ స్టోర్. దండు శరత్ బాబు,వాసు, యాజమాన్యం ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, ఇబ్రహీం,శృక వర్ధన్ రెడ్డి, వెంకట్ కృష్ణ రెడ్డి, రాజ్ కుమార్,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# సైబరాబాద్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**- వివిధ రంగాల మహిళా ప్రముఖుల హాజరు**

**- క్రమశిక్షణ, పట్టుదలతోనే రాణిస్తామని పలువురు సూచన**

హైదరాబాద్,మార్చి7 నీలగిరి వార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జీహెచ్ఎంసీ కమిషనర్ సృజన హాజరుకాగా, గౌరవ అతిథులుగా 'సేవ్' ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు విజయ్ రామ్, ప్రముఖ పోషకాహార నిపుణులు, మనస్తత్వవేత్త డాక్టర్ నిదా ఫాతిమా, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, వివిధ విభాగాల డీసీపీలు, పోలీస్ అధికారులు, మినిస్టీరియల్ స్టాఫ్, జీహెచ్ఎంసీ అధికారులు, రైతులు మరియు వివిధ రంగాలకు చెందిన మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు. 'గివ్ టూ గైన్' థీమ్ తో ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. మహిళా శక్తిని గౌరవించడం, సమాజంలో వారి పాత్రను గుర్తించడం, ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది. సమాజంలో సానుకూల మార్పులకు మహిళా సాధికారత ఎంతో కీలకమని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. ఏ రంగంలోనైనా రాణించాలంటే క్రమశిక్షణ, స్పష్టమైన లక్ష్యం మరియు నిరంతర కృషి అవసరమని సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన అన్నారు. చిన్నప్పటి నుంచే సమాజానికి సేవ చేయాలనే తపన తనలో ఉండేదని, తన తండ్రి బాలరామయ్య స్ఫూర్తితోనే సివిల్ సర్వీసెస్ వైపు అడుగులు వేసినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుండి పొలిటికల్ సైన్స్ లో మాస్టర్స్ పూర్తి చేసిన తాను, క్రమబద్ధమైన ప్రణాళికతో చదివి యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలో దేశవ్యాప్తంగా 44వ ర్యాంక్ సాధించినట్లు వివరించారు. యువత తమపై తాము నమ్మకం ఉంచి, కష్టపడి చదివితే ఎలాంటి కఠినమైన లక్ష్యనైనా సులభంగా సాధించవచ్చని ఆమె ఈ సందర్భంగా సూచించారు. రసాయనాలపై ఆధారపడిన వ్యవసాయం వల్ల భూసారం దెబ్బతినడమే కాకుండా మానవ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని 'సేవ్' ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు విజయ రామ్ అన్నారు. పాతకాలపు సహజ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారానే భూమిని కాపాడుకుంటూ ఆరోగ్యకరమైన ఆహారాన్ని పొందవచ్చని సూచించారు. ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త సుభాష్ పాలేకర్ రూపొందించిన సహజ సిద్ధమైన విధానాలను పాటిస్తే.. రైతులు అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని వివరించారు. ముఖ్యంగా కులాకర్ వంటి సంప్రదాయ బియ్యం రకాల్లో అధిక పోషక విలువలు ఉంటాయని, ఇవి శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ప్రజలందరూ రసాయన రహిత ఆహారాన్ని తీసుకోవాలని, రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా, సహజ వ్యవసాయంపై ఆసక్తి ఉన్న రైతులకు, ప్రజలకు హైదరాబాద్‌లో ఏడాది పొడవునా ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ .. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. మహిళల ఆరోగ్యం, భద్రత, విద్య , ఆర్థిక స్వాలంబన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రముఖ పోషకాహార



నిపుణులు, మనస్తత్వవేత్త డాక్టర్ నిదా ఫాతిమా మాట్లాడుతూ, ఆరోగ్యం అంటే కేవలం మనం తీసుకునే పోషకాహారం మాత్రమే కాదని, మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. మనం తీసుకునే ఆహారం కేవలం శారీరక శక్తికే కాకుండా, మన ఆలోచనలను మరియు ఒత్తిడిని నియంత్రించే మెదడు పనితీరును

కూడా ప్రభావితం చేస్తుందని ఆమె వివరించారు. పోషక విలువలున్న ఆహారమే మానసిక ప్రశాంతతకు పునాది అని, ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడిని అధిగమించడానికి పోషణ, మనస్తత్వ శాస్త్రం రెండూ సమన్వయంతో ఉండాలని ఆమె పేర్కొన్నారు. చైల్డ్ అండ్ అడోలెసెంట్ సైకియాట్రిస్ట్ కన్సల్టెంట్ హరిణి మాట్లాడుతూ.. పిల్లలు కౌమారదశలో ఉన్నవారి మానసిక ఆరోగ్యం, వారి వికాసం కోసం తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. కార్యక్రమం ముగింపులో, విధి నిర్వహణలో విశేష ప్రతిభ కనబరుస్తున్న మహిళా అధికారులను, సిబ్బందిని మరియు పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ముఖ్యంగా నగర పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న మియాపూర్, పటాన్‌చెరు, నిజాంపేట్, మరియు మాదాపూర్ ప్రాంతాల మహిళా పారిశుధ్య కార్మికులను వేదికపై ప్రత్యేకంగా సన్మానించి, వారికి జ్ఞాపికలను అందజేశారు. ఈ వేడుకలో భాగంగా పలువురు నిపుణులు, కళాకారులు పాల్గొని కార్యక్రమాన్ని మరింత ఆసక్తికరంగా మార్చారు. ఏఎస్ఐ కె. వనజ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమం అందరినీ అలరించింది. అలాగే, శ్రీలత, శ్రీకృష్ణల గీతాలాపన కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఎక్స్ పో సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ ప్రదర్శనలో మహిళలకు సంబంధించిన రకరకాల దుస్తులు, చేనేత వస్త్రాలు, అలంకరణ వస్తువులు మరియు పోషక విలువలున్న ఆహార పదార్థాల స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఏడీసీపీలు, పోలీస్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భూమేష్ గుప్తాను పరామర్శించిన షబ్బీర్ అలీ

నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్.

కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మొగిలిపల్లి భూమేష్ గుప్తా తండ్రి మొగిలిపల్లి శంకరయ్య మృతి చెందారు. శంకరయ్య మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. నేడు భూమేష్ గుప్తా నివాసానికి వెల్లిన షబ్బీర్ అలీ, శంకరయ్య భౌతికకాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన ప్రముఖులు:ఈ కార్యక్రమంలో షబ్బీర్ అలీతో పాటు మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, పీసీసీ జనరల్ సెక్రటరీ ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కంచర్ల లింగం, గౌరీ శంకర్, కస్తూరి నరహరి, గంప ప్రసాద్, పెన్సిల్వార్ శ్రీకాంత్, వలపిశెట్టి భాస్కర్, వెంకటేష్, పీఏ గంగాధర్, పీఆర్ఓ గాజి మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొని నివాళులర్పించారు.



# గుర్తుతెలియని వృద్ధురాలు మృతి

## ఆచూకీ తెలిస్తే నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్

## 8912670039 నెంబర్ కి సమాచారం

## నవాబ్ పేట్ ఎస్సై జీ. పుండ్లిక్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది.నవాబ్ పేట్ ఎస్సై వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి సమయంలో మైతభ్ ఖాన్ గూడ గ్రామం సమీపంలో గుర్తుతెలియని వృద్ధురాలు మృతి చెందిందని సమాచారం అందడంతో సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించడం జరిగింది.మృత్యురాలి వయసు సుమారు 70 సంవత్సరాల వరకు ఉంటుందని మృతదేహాన్ని వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీలో భద్రపరిచినట్లు పేర్కొన్నారు.ఎవరైనా గుర్తుపడితే నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ 8712670039 నెంబర్ కి సమాచారం అందించాలని నవాబుపేట ఎస్సై తెలిపారు.

# ఎక్కడపడితే అక్కడ రోడ్లపై చెత్త వేయరాదు

## - తాండూరు మున్సిపల్ చైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి

**తాండూరు, మార్చి 7 నీలగిరి వార్త :**

ఎక్కడపడితే అక్కడ రోడ్లపై చెత్త వేయరాదని తాండూరు మున్సిపల్ నీరజ బాల్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా శనివారం 13వ వార్డులో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పట్టణంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ రోడ్లపై వేయవద్దని కోరారు. చెత్తను రోడ్ల పైన వెళ్తే ఆరోగ్య సమస్యలు వస్తాయి అని, ప్రజలు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని వివరించారు. మనం రోడ్ల పైన వేసే చెత్తను తొలగిస్తున్న మున్సిపల్ కార్మికుల ఆరోగ్యానికి కూడా మనం చూడవలసిన బాధ్యత ఉందని ఆమె ప్రజలకు గుర్తు చేశారు. కమిషనర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయవద్దని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే రోగాలు రావని విషయాన్ని ప్రజలు గుర్తు చేసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తారా సింగ్, ఎంపీడీవో విశ్వప్రసాద్, కౌన్సిలర్ సురేష్, మేనేజర్ నరేందర్ రెడ్డి, టి పి బి ఓ లు ప్రియా, నరేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ లు వెంకటయ్య, ఉమేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ప్రవీణ్ గౌడ్, వార్డ్ ఆఫీసర్ రాఘవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో క్లీనింగ్ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా చైర్పర్సన్ నీరజ, కమిషనర్ మధుసూదన్ రెడ్డిలు కార్మికులకు శాలువాలతో సన్మానించారు.





## శ్రీ శ్రీశ్రీ ఎల్లమ్మ పోచమ్మ ఆలయము మూడో వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ ను కలిసిన ఆలయ కమిటీ సభ్యులు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ పోచమ్మ ఆలయము మూడో వార్షికోత్సవం సందర్భంగా గౌరవనీయులైన ఎమ్మెల్యే శ్రీ కె. పి. వివేకానంద గౌడ్ ని ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించనున్న వార్షికోత్సవ కార్యక్రమాల వివరాలను ఎమ్మెల్యే కి తెలియజేసి, ఉత్సవాలలో పాల్గొని ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యే ఆలయ అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలుసుకొని కమిటీ సభ్యులను అభినందించారు. అలాగే ఆలయ ఉత్సవాలు విజయవంతంగా జరగాలని ఆకాంక్షిస్తూ తన శుభాకాంక్షలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,సలహాదారులు గుంటి సుజాత బాలయ్య చారి ఆలయ చైర్మన్ నేమూరి సతీష్ గౌడ్ వైస్ చైర్మన్ నేమూరి రమేష్ గౌడ్ వైస్ ప్రెసిడెంట్స్ అరస్ మహేష్ కుమార్ బద్రి వెంకట రమణయ్య పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పై సిపిఐ పోరాటం

## సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. యేసు రత్నం

## సిపిఐ నిరసన దీక్ష

## సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

జీహెచ్ఎంసీ నిజాంపేట్ సర్కిల్ పరిధిలో ప్రజా సమస్యల పై పోరాటం అనే నినాదంతో ప్రగతి నగర్ సర్కిల్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ నిరసన దీక్షను పాలభిందెల శ్రీనివాస్, పొన్నకంటి దస్తగిరి తో సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు చేయించగా ముఖ్య అధితిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. యేసు రత్నం హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ జీహెచ్ఎంసీ నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రజా సమస్యల పై సిపిఐ పోరాటం అనే నినాదంతో నిరసన దీక్ష నిర్వహించము అని తెలిపారు. నిజాంపేట్ సర్కిల్లో అంబీర్ చెరువు, తూర్క చెరువు, బైన్ చెరువు, పాపయ్య కుంట, కొత్త కుంట మొదలైన వాటిలో గుర్రపు డెక్కలు పెరగడం వల్ల వాటిని ఆసరా చేసుకొని దోమలు విపరీతంగా ప్రజల పై దాడి చేస్తున్నాయి అని గుర్తు చేశారు. కనుక ముందు గుర్రపు డెక్కలను తొలగించి తరువాత దోమలను నివారించాలి అని అన్నారు. అలాగే నిజాంపేట్ సర్కిల్ పరిధిలో రోడ్లు , డ్రైనేజ్ పెండింగ్ పనులు పూర్తి చేయకపోవడం చాలా బాధాకరం అని దాని వల్ల ప్రజలకు అసౌకర్యం కలుగుతుంది అని అన్నారు. కనుక వెంటనే రోడ్లు, డ్రైనేజ్ పనులు పూర్తి చేయాలి అని అన్నారు. బస్తీ దావఖానాలలో డాక్టర్లు, నర్సుల కొరత వల్ల నిరూపయోగముగా వున్నాయి అని వాటిని ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలనీ వారు డిమాండ్ చేశారు. ఎండ కాలం వచ్చింది కనుక ప్రజలకు మంచి నీటి కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. తొంబై శాతం అక్షరాస్యత గల నిజాంపేట్ సర్కిల్లో గ్రంధాలయం లేకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. గ్రామపంచాయితీగా ఉన్న నాటి నుండి ప్రతి సంవత్సరం ఇంటి పన్నులో గ్రంధాలయనికి పన్ను కట్టుకునే ప్రభుత్వాలు, అధికారులు ముక్కు పిండి పన్ను వసూలు చేశారు తప్ప గ్రంధాలయం కట్టాలని ఆలోచించలేదు అని గుర్తు చేశారు. కనుక వెంటనే గ్రంధాలయం ఏర్పాటు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. అలాగే జీహెచ్ఎంసీ నిజాంపేట్ సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేయాలనీ, బాచుపల్లి మండల తహసీల్దార్ కార్యాలయనికి నలుగురు ప్రజల సమస్యలను చెప్పుకోవడానికి వెళ్తే కనీసం కూర్చోడానికి స్థలం లేక పాత బాచుపల్లి గ్రామపంచాయితీ కార్యాలయని వాడుతున్నారు. కనుక వెంటనే తహసీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. అలాగే నిజాంపేట్ సర్కిల్లో పని చేసే








మున్సిపల్ కార్మికుల, చెత్త బండి నడిపే కార్మికుల, చిరు వ్యాపారుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలనీ వారు డిమాండ్ చేశారు. వెంటనే పై సమస్యలు పరిష్కారం చేయకపోతే నిజాంపేట్ సర్కిల్, రెవిన్యూ కార్యాలయాలు ముట్టడి చేస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత రత్న అవార్డు గ్రహీత మేకల. నాగేష్, సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు జీ.కృష్ణ, ఆశి. యాదయ్య, బ్రహ్మానందం, కేశవులు, ప్రకాష్ , నాగేష్, శివ, కృష్ణ, గంగన్న, పి. సింధూరి, పి. కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత దంత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సొంటి రెడ్డి పున్నారెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

ఉచిత దంత వైద్య శిబిరాన్ని మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సొంటిరెడ్డి చైతన్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు దంత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఈ ఉచిత డెంటల్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈరోజు నిర్వహించిన మెడికల్ క్యాంప్ లో సుమారు 500 మంది పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## మోడల్ గ్రేవ్ యార్డ్ గా కళావతి నగర్ స్మశాన వాటికను అభివృద్ధి పరుస్తాం

## బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 129 - సూరారం డివిజన్ కళావతి నగర్ హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కళావతి నగర్ హిందూ స్మశాన వాటికను అభివృద్ధి చేసేందుకు ఎన్ని నిధులైన కేటాయించి మోడల్ గ్రేవ్ యార్డ్ గా తీర్చిదిద్దుతామని అన్నారు. మనిషి జీవితంలోని చివరి మజిలీని గౌరవప్రదంగా నిర్వహించేందుకు స్మశాన వాటికలో చేపట్టవలసిన మౌలిక వసతులను అన్నింటిని కల్పించి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈ అనురాగ్, మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, స్థానిక సంక్షేమ సంఘం నాయకులు రజితా రత్నం, సదానందం గౌడ్, హరినాథ్, శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, కోలా శ్రీకాంత్ ముదిరాజ్, గుబ్బల లక్ష్మీనారాయణ, కెపి.వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.





## మహిళలు సమాజ అభివృద్ధికి కీలకమైన పాత్ర

## నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కోలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు 283 డివిజన్ గిరి నగర్ పరిధిలోని ఆదర్శనగర్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నవ జ్యోతి స్కూల్ ప్రిన్సిపల్ ఇంద్ర గారు, డాక్టర్ పద్మావతి సీనియర్ నర్స్ కార్యం లక్ష్మి పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ మహిళలు సమాజ అభివృద్ధికి కీలకమైన పాత్ర పోషిస్తున్నారని, ప్రతి రంగంలో మహిళలు ముందుండి విజయాలు సాధిస్తున్నారని తెలిపారు. మహిళల సాధికారత కోసం అందరూ కలిసి కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.అనంతరం పరిధిలోని ఆలయంలో నిర్వహించిన హోమ కార్యక్రమంలోని ప్రత్యేక పూజలో పాల్గొని నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతి సమృద్ధులతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బి. శివకుమార్, మహిళా అధ్యక్షురాలు మాధవి రాణి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అన్నీ రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ తైలం శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు చిన్నమ్మ, డివిజన్ ఉపాధ్యక్షులు కార్యం ప్రకాష్, డివిజన్ మహిళా ఉపాధ్యక్షురాలు లక్ష్మి రెడ్డి, కార్యదర్శి ఎస్. లక్ష్మి, ప్రధాన కార్యదర్శి నీల గుప్తా, భాగ్య, జానకి, భాస్కర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, ప్రవీణ్ ముదిరాజ్, వెంకటేష్, చంటి తదితరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు పాల్గొన్నారు.





# కేటిఎస్ ఆవిష్కార రోబోఫేస్ట్2026 ను ప్రారంభించిన డి.ఎస్.పి శ్రీనివాసరావు

**దేవరకొండ నీలగిరి వార్త**

సైన్స్ అండ్ టెక్నాలజీని విద్యార్థులు వినియోగించుకుంటూ నూతన ఆలోచనలకు పదును పెట్టాలని దేవరకొండ డి.ఎస్.పి శ్రీనివాసరావు అన్నారు. దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో కేటీఎస్ ఆవిష్కార్ రోబో ఫేస్ట్ 2026 కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించి మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలతో పాటు రోబో వినియోగం భవిష్యత్తు కాలాన్ని విద్యార్థులకు వివరించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యలో ఎన్నో మార్పులు వస్తున్నాయని ప్రస్తుతం ప్రపంచం అంతా ఏఐ ద్వారా కొంత మార్పులు జరుగుతున్నాయని తెలిపారు. చిన్నతనం నుండి పాఠశాల స్థాయి నుండి సైన్స్ అండ్ టెక్నాలజీ తెలుసుకుంటూ వాటిపై పరిశోధనాత్మక విజయాలను సాధించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను పాఠశాల కరస్పాండెంట్ సి రాజ్ కుమార్ రెడ్డి శాలువతో ఘనంగా సన్మానించి అనంతరం విద్యార్థులు తయారుచేసిన రోబోటిక్ పనితీరులను తరగతి గదులలో పర్యవేక్షించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ తరహాలో విద్యార్థులను సైన్స్ పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు చేస్తున్నటువంటి తొలి ప్రయత్నం చాలా మంచి విజయాలు సాధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ హెచ్ ఎస్ ఓ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకట్ రెడ్డి రఘువీరా చారి, శర్మ, ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళ గౌరవం ఉన్న చోటే నిజమైన నాగరికత ఉంటుంది

- మహిళ ఒక కుటుంబాన్ని మాత్రమే కాదు,దేశ భవిష్యత్తు మార్చగలదు
- సమాజమంతా మహిళలకు మద్దతుగా నిలవాలి
- మహిళా దినోత్సవ సందర్భంగా
- కవయిత్రి కొమ్ము వరలక్ష్మి ప్రత్యేక వ్యాసం

**నీలగిరి వార్త,హుజూర్ నగర్**

మహిళ కేవలం ఒక వ్యక్తి కాదు, ఆమె ఒక శక్తి,ఒక స్వరం,ఒక విప్లవమని, మహిళను గౌరవించడం అంటే మన సంస్కృతిని గౌరవించడం వంటిదని,ఆమె గర్భంలోనే భవిష్యత్తు పెరుగుతుంది,ఆమె చేతుల్లోనే సమాజం రూపు దిద్దుకుంటుందని, అవకాశం కలిగితే మహిళ అద్భుతాలు సృష్టిస్తుందని, అడ్డంకులు వచ్చినా, అపహాస్యం ఎదురైనా ఆమె తల వంచదని, కష్టాలు వచ్చినప్పుడు కన్నీళ్లు తుడుచు కుంటూ ముందుకు సాగుతుందని, ఆమెను బలహీనంగా చూసే దృష్టికే బలహీనత ఉందని,ఆమెను అణచివేయాల నుకునే చేతులే నిజంగా బలహీనమైనవని ప్రముఖ రచయిత్రి కొమ్ము వరలక్ష్మి అన్నారు.ఒకప్పుడు ఇంటి గడప దాటకూడదని చెప్పిన మహిళలు నేడు ఆకాశాన్ని ఛేదిస్తూ అంతరిక్షంలోకి చేరు కున్నారు.చదువు వద్దన్నా శాస్త్రవేత్తలుగా ఎదిగారు. నాయకత్వం ఇవ్వనన్నా సమాజానికి దిశానిర్దేశం చేసే నాయకురాలుగా నిలిచారు.మహిళ సంకల్పం ముందు అడ్డంకులు కరిగిపోయాయని,చరిత్రలో ఎన్నో సందర్భాల్లో మహిళలు అసాధారణ ధైర్యాన్ని నిరూపించారు.మహిళలకు సమాన హక్కులు ఇవ్వడం దానం కాదని, అది రాజ్యాంగం ఇచ్చిన హామీ అని,విద్య, ఉపాధి,ఆస్తి హక్కు,నిర్ణయాధికారం వంటి హక్కులు మహిళల అభివృద్ధికి పునాది అని వరలక్ష్మి అన్నారు.చదువుకున్న మహిళ ఒక కుటుంబాన్ని మాత్రమే కాదు, తరాలను మార్చగలదని,మహిళ బలపడితే కుటుంబం బలపడుతుంది,కుటుంబం బలపడితే దేశం బలపడుతుంది,భారతీయ సంస్కృతిలో మహిళలకు విశిష్ట స్థానం ఉందని,వేదకాలం నుంచే మహిళలు విద్యలో,తత్వచింతనలో భాగస్వాము లయ్యారని,కానీ కాలక్రమంలో కొన్ని సామాజిక ఆచారాలు మహిళలను ఇంటి గడపలకే పరిమితం చేశాయి.బాల్య వివాహాలు,అక్షరాస్యత లోపం,ఆస్తి హక్కుల సమస్యలు మహిళా పురోగతిని అడ్డుకున్నాయని కవయిత్రి కొమ్ము వరలక్ష్మి ఉద్ఘాటించారు.నేటి మహిళా కుటుంబం బాధ్యతలను మోస్తూనే ఉద్యోగ రంగంలో అద్భుతాలు సృష్టిస్తోందని, ఉపాధ్యాయు రాలిగా జ్ఞానాన్ని పంచుతుందని, వైద్యురాలిగా ప్రాణాలను కాపాడు తుందని,శాస్త్రవేత్తగా ఆవిష్కరణలు చేస్తుందని,పోలీస్ అధికారిగా న్యాయాన్ని కాపాడుతుందని,నాయకురాలిగా సమా జానికి మార్గనిర్దేశం చేస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా ఎదిగి కుటుంబాలను నిలబెడుతున్నారని అన్నారు.మహిళలు ఇంకా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారని,సమాజం రాకెట్ వేగంతో అభివృద్ధి చెందుతున్నా ఈ కాలంలో కూడా మహిళలపై హింస,లింగ వివక్ష,వేతన అసమానత వంటి సమస్యలు ఇంకా కొనసాగుతున్నాయని,ఇది ఒక వ్యక్తి సమస్య కాదని,సమాజ సమస్య అని, మహిళపై జరిగే ప్రతి అన్యాయం మనందరి బాధ్యతను గుర్తు చేస్తుందని అన్నారు.లింగ వివక్ష భావన మహిళను బలహీనురాలిగా చూపుతుందని,చట్టాలపై అవగాహన లేకపోవడం కూడా సమస్యలను పెంచుతుందని,మహిళలపై జరిగే వేధింపులు బాధితురాలిపై తీవ్రమైన మానసిక ప్రభావం చూపుతాయని, ఆత్మవిశ్వాసం తగ్గిపోవచ్చు,చదువు లేదా ఉద్యోగం మధ్యలో ఆగిపోవచ్చు.మహిళ భయపడే సమాజం ఎప్పటికీ అభివృద్ధి చెందదని,సమాజంలో మార్పు రావాలంటే మహిళలపై గౌరవం పెంపొందించాలని, లింగ సమానతపై పాఠశాలలు, కళాశాలలు,కార్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని,చట్టాలపై స్పష్టమైన సమాచారం అందించాలని, బాధితురాలు ధైర్యంగా ఫిర్యాదు చేసే వాతావరణం కల్పించాలని,సమాజమంతా మహిళలకు మద్దతుగా నిలవాలని, మహిళా స్వరం వినిపించినప్పుడు సమాజం వినాలని,మహిళలు సాధించిన విజయాలు ఎన్నో ఉన్నాయని అన్నారు. 2007లో తొలి మహిళా రాష్ట్రపతిగా



ప్రతిభా పాటిల్ ప్రమాణస్వీకారం చేశారని,ఇందిరా గాంధీ శక్తివంతమైన నాయకత్వంతో భారత రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు సాధించారని,ఫాతిమా బీవీ భారతదేశ తొలి మహిళా సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా చరిత్ర సృష్టించారని,రాష్ట్రపతి నుంచి గ్రామ సర్పంచి వరకు,అంతరిక్షం నుంచి క్రీడా మైదానం వరకు ప్రతి రంగంలోనూ మహిళలు ప్రతిభ చాటుతున్నారని అన్నారు.ఆడపిల్ల అడుగేస్తే కుటుంబం ఎదుగుతుంది.ఆమె నాయకత్వం వహిస్తే దేశం ఎదుగుతుంది.మహిళలను గౌరవించండి మంచి సమాజాన్ని నిర్మించండి అని రచయిత్రి వరలక్ష్మి అన్నారు.

# పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

- చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది
- మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక శుభ్రత డ్రైవ్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

పరిశుభ్రమైన వాతావరణం ప్రజల ఆరోగ్యానికి ఎంతో అవసరమని ప్రతి కార్యాలయంలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక శుభ్రత కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో స్పెషల్ క్లీనింగ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యాలయాలతో పాటు పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో పరిశు భ్రత కార్యక్రమాలను కొనసాగించాలని సూచించారు. అధికారులు, సిబ్బంది తమ కార్యాలయాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ప్రజల్లో కూడా పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి, వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మున్సిపల్ అధికారులు మేనేజర్ బుచ్చి బాబు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,ఆర్వో కళ్యాణి, టిపిఒ సోమయ్య, సీనియర్ అసిస్టెంట్లు జానపాటి నాగయ్య ,శ్రీను, యం.డి గౌసుద్దీన్ ,ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్,ఏనేపల్లి యాదగిరి, అజీముద్దీన్ ,టీఎంసీ శ్వేత ,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ సిహెచ్ .శివ ప్రసాద్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నీటి సమస్యకు పరిష్కారం చూపిన సర్పంచ్

- బోరు మోటర్ రిపేరు చేయించి నీటి వసతి కల్పించి

**దేవరకొండ నీలగిరి వార్త**

కట్ట కొమ్ముతాండ గ్రామపంచాయతీ పరిధిలో సైదులు ఇంటి వద్ద రిపేరు గురైనటువంటి మోటర్ ను తిరిగి వాడకంలోకి తీసుకువచ్చిన సర్పంచ్ నేనావత్ జ్యోతి పాండు నాయక్ ను గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అసలే ఎండాకాలం ఆపై మోటర్లు సైతం మరమాతులకు గురవుతున్నాయి . కట్ట కొమ్ముతాండ గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల కాలంలో నీటి పంపు మరమ్మతులకు గురైందని గుర్తించిన గ్రామ సర్పంచ్ ఎమ్మెల్యే బాలు నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సమస్య పరిష్కరించాలని అధికారులకు సర్పంచ్ కు సూచించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మోటార్ రిపేర్ వారిని తీసుకువచ్చి మోటార్ను బాగు చేయించి నీటి సౌకర్యాలు తీర్చారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సభావత లక్ష్మీ గోవిందు నాయక్ వార్డు మెంబర్స్ సాగర్ మరియు అఖిల్, వెంకన్న ,శంకర్ ,గోపాల్ ,గోపి, రాజు తదితరులున్నారు.



# జై భీమ్ దీక్ష చేపట్టడం గర్వకారణం రామ్ సైదులు

**నీలగిరి వార్త గరిడేపల్లి..**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలను ఆశయాలను అనుసరిస్తూ ముందుకు తీసుకెళ్తూ భారత రాజ్యాంగం గొప్పతనాన్ని చాటుతూ జై భీమ్ దీక్ష చేపట్టడం గర్వకారణం అని తెలంగాణ మాదిగ జెఏసి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్ సైదులు అన్నారు. ఈరోజు గరిడేపల్లి మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పొనుగోడు గ్రామానికి చెందిన నందిపాటి నరహరి అంబేద్కర్ కి ఎంఆర్పీఎస్ గరిడేపల్లి మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి నీలి కండువా కప్పి అంబేద్కర్ దీక్ష మాలను స్వీకరింప చేశారు. మానవ హక్కుల కోసం అంబేద్కర్ పోరాటం చేసి అందరికీ సమన్యాయం కల్పించేలా కృషి చేశారన్నారు.దళిత జాతి ఉద్ధరణ కోసం పాటుపడరన్నారు. 18 సంవత్సరాల నిండిన అందరికీ ఓటు హక్కు కల్పించడమే కాకుండా మహిళలు మరియు కార్మికుల కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిడమర్తి అంజి, తెలంగాణ సంస్కృతి సంఘం నాయకులు కోట వీరస్వామి, స్ఫూర్తి యువజన సంఘం అధ్యక్షుడు అనంతు కర్ణాకర్ గౌడ్, జై భారత్ జిల్లా నాయకులు రణపంగా శ్రవణ్, వార్డు మెంబర్లు నకిరేకంటి రమేష్, రామ్ మధు, నాయకులు కీసరి నాగయ్య, పాతకోటి లింగారెడ్డి, నందిపాటి రమేష్, మేదారి రాంబాబు, పిట్ట నర్సయ్య, పందిరి చంటి, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాద విద్యార్థికి 10,000 అందించిన డిఆర్ఎస్ స్కూల్

**దేవరకొండ నీలగిరి వార్త**

డి ఆర్ ఎస్ ది గ్లోబల్ స్కూల్ సి బి ఎస్ సి స్కూల్ విద్యార్థులు యజమాన్యం ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్ ముప్పావరం రవి కుమారుడు తనీష్ కి వైద్య ఖర్చుల నిమిత్తం పాఠశాల నుండి వసూలు చేసిన మొత్తాన్ని శనివారం పాఠశాలలో కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా దాతల నుండి విద్యార్థుల నుండి అందే ఆర్థిక సహాయం ఓ నిండు ప్రాణాన్ని కాపాడాలని అందుకోసమే ఆర్థిక సహాయం ఆర్జిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హాని మేరీ, శ్రీమతి, సైదులు గీత, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్పర్సన్ కు సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ అయినా పున్న శైలజ వెంకటేశ్వర్లను కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ సి. రాజ్ కుమార్ రెడ్డి శనివారం కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు స్టాఫ్ శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్టమొదటిసారి దేవరకొండ మున్సిపాలిటీ మహిళా చైర్మన్ గా ఎన్నిక కాబడటం మహిళ లోకానికి ఆదర్శంగా నిలిచిందని అంటూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్ ,రావిరాల మహేందర్ ,గుర్రం శ్రీను, లు ఉన్నారు.



# ఏప్రిల్ 4న రన్ ఫర్ జీసస్ 2026

**దేవరకొండ నీలగిరి వార్త**

ఏసుక్రీస్తు మరణం గుడ్ ఫ్రైడే పునరుత్థానం మూడవ దినమున తిరిగి లేవడం ఈస్టర్ను పురస్కరించుకొని ఏప్రిల్ 4న రన్ ఫర్ జీసస్ 2026 శాంతి ర్యాలీని విజయవంతం చేయాలని రాష్ట్ర కమిటీ సభ్యులు దేవరకొండ డివిజన్ కన్వీనర్ లు రెవరెండ్ డాక్టర్ కోనేరు ప్రభు ప్రసాద్, బ్రదర్ ఐడి సోలోమోన్ రాజు కోరారు. ఏప్రిల్ 4 ఉన్న ఉదయం ఏడు గంటలకు ప్రారంభం కానున్న రన్ ఫర్ జీసస్ 2026 శాంతి ర్యాలీకి సంబంధించిన సన్నహాక మీటింగ్ ఏసుక్రీస్తు కృపా సంఘం వంశీరాజ్ చర్చ్ కొండమల్లే పల్లిలో విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు అందరూ అనగా సంఘ పెద్దలు సంఘ సభ్యులు స్త్రీలు యువనస్తులు పిల్లలు వృద్ధులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వక్తలు కోరారు.



# ఘనంగా అంతటి విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు అంతటి విజయ్ కుమార్ జన్మదిన వేడుకలను సూర్యాపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం వాణిజ్య భవన్ సెంటర్ వద్ద కూలి పనులకు వెళ్లే వారికి అల్పాహారం పంపిణీ చేశారు. అంతటి విజయకుమార్ జువెలరీ షాపులో జన్మదినం సందర్భంగా పలువురు పట్టణ జ్యువెలరీ మర్చంట్స్ హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు... అంతటి విజయకుమార్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వ్యాపారులు కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన జువెలరీ మర్చంట్ అసోసియేషన్ వ్యాపారులకు, మరియు ప్రముఖులకు అందరికి అంతటి విజయకుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.



# చదువే ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపుతుంది

- లక్ష్యంతో కూడిన విద్య విజయానికి తొలిమెట్టు
- విద్యార్థులు చదువుని కష్టపడి కాకుండా ఇష్టపడి చదవడం అలవాటు చేసుకోవాలి
- ఒత్తిడి లేని విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రు లు కృషి చేయాలి,భారతరక్షణశాఖ మాజీ డిప్యూటీ - డైరెక్టర్,(సిఎస్ బి) ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ బాలలత
- ఘనంగా ప్రజా హై స్కూల్ 35వ వార్షికోత్సవ వేడుకలు

మునగాల, ప్రతినిధి నీలగిరివార్త మార్చి 07

మునగాల:చదువే ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపుతుందని, లక్ష్యంతో కూడిన విద్య విజయానికి తొలిమెట్టుగా నిలుస్తు, మన భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని భారతరక్షణశాఖ మాజీ డిప్యూటీ డైరెక్టర్,మరియు (సి ఎస్ బి) ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ ఎం. బాలలత అన్నారు, శుక్రవారం రాత్రి మండలకేంద్రంలో నిర్వహించిన న్యూ ప్రజ్ఞా హై స్కూల్ 35వ వార్షికోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ,ప్రస్తుత సమాజంలో ప్రతి విద్యార్థి పాఠశాల దశ నుండి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని, కఠోర శ్రమ, క్రమశిక్షణ, ఏకాగ్రతను అలవర్చుకొని ప్రణాళిక బద్ధంగా కష్టపడి విద్యను అభ్యసిస్తే తప్పకుండా విజయం వారిని వరిస్తుందని, చదువుకోవడం ద్వారానే ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కారమై ఉన్నత స్థానానికి చేరుతారని చదివే మనందరికీ వజ్రాయుధమని అలాంటి చదువుని ఏ విద్యార్థి నిర్లక్ష్యం చేయరాదన్నారు, విద్యార్థులు చదువుని కష్టపడి కాకుండా ఇష్టపడి చదవడం అలవాటు చేసుకోవాలని తద్వారా మంచి ఫలితాలు సాధిస్తారని ఆమె తెలిపారు, విద్యార్థినీ విద్యార్థులకు ఒత్తిడి లేని విద్య అందించేందుకు తరగతి గదిలో ఉపాధ్యాయులు, ఇంటివద్ద తల్లిదండ్రులు కృషి చేయాలని తద్వారా విద్యార్థుల మానసిక స్థితిగతుల్లో మంచి పురోగతి ఉంటుందన్నారు,ప్రస్తుత సమాజంలో ఏఐ టెక్నాలజీ విస్తృతంగా ప్రాచుర్యంలో ఉందని పాఠశాల దశ నుండే విద్యార్థులు సాంకేతికత కలిగిన ఏఐ టెక్నాలజీనిఅందిపుచ్చుకునేందుకు కష్టపడాలన్నారు,ఒక మారుమూల మునగాల మండల కేంద్రంలో 35 సంవత్సరాల క్రితం కాచాని కృష్ణమూర్తి న్యూ ప్రజ్ఞ హై స్కూల్ ని తెలుగు మీడియంలో స్థాపించి మారుతున్న కాలానికి అనుగుణంగా ఇంగ్లీష్ మీడియం గా తీర్చిదిద్ది నాటి నుండి నేటి వరకు 35 సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో వేలాది మంది విద్యార్థినీ విద్యార్థులను ఉద్యోగులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించడం అభినందనీయమని ఆమె ఈ సందర్భంగా న్యూ ప్రజ్ఞ హై స్కూల్ పాఠశాల కరస్పాండెంట్ కాచాని కృష్ణమూర్తి పుష్పలత దంపతుల్ని అభినందించారు, ఈ పాఠశాల విద్యార్థులకు భవిష్యత్తులో విద్యా ఉద్యోగ రంగంలో సలహాలు సూచనల




కోసం భవిష్యత్తు విద్యా ఉద్యోగ ప్రణాళిక కోసం ఏ అవసరం ఉన్నా తనని సంప్రదించవచ్చని వారి తాను ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు, అదేవిధంగా ఈకార్యక్రమానికి అతిథిగా హాజరైన ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు కందాల పాపిరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న విద్యను సృజనాత్మకతను కళాత్మకతను, వారి నైపుణ్యాన్ని వెన్ను తట్టి ప్రోత్సహిస్తూ 35 సంవత్సరాలుగా అనేక విజయాలను సాధించిన న్యూ ప్రజ్ఞా హై స్కూల్ విజయాల పరంపర ఇదేవిధంగా కొనసాగుతూ పాఠశాల చదువులమ్మ ఒడిలో వేలాదిమంది విద్యార్థులకు నీడనిస్తూ 50 వసంతాల వార్షికోత్సవ వేడుకలు నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు,ఈకార్యక్రమానికి హాజరైన అతిధులు, ప్రజా ప్రతినిధులు మరియు మండల పుర ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకలు ప్రారంభించగా, అతిథుల ఉపన్యాసం అనంతరం పాఠశాలలో విద్యనిభ్యసిస్తున్న 550 మంది విద్యార్థినీ విద్యార్థులు వివిధ పాటలకు చేసిన డ్యాన్సులు వివిధ నృత్య శాస్త్రీయ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి, ఈకార్యక్రమంలో విశ్రాంత డిగ్రీ కళాశాల అధ్యాపకులు పోతుగంటి నాగేశ్వరరావు,జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు రమేష్ బాబు, న్యూ ప్రజ్ఞ హై స్కూల్ కరస్పాండెంట్ కాచాని కృష్ణమూర్తి పుష్పలత,దంపతులు, మరియు అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయపార్టీలనాయకులు,పాఠశాలఉపాధ్యాయ బృందం,విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టల్లో శుభ్రత పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత

డిండి దేవరకొండ నీలగిరి వార్త

సంక్షేమ హాస్టల్లో శుభ్రత పరిశుభ్రతకు అధిక ప్రార్ధన ఇస్తూ ఆరోగ్యకరమైనటువంటి వాతావరణంలో విద్యార్థులకు వసతిగృహాలలో ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది అందుకుగాను ఈనెల 6 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల ప్రణాళికలో డిండి కొండమల్లేపల్లి వసతి సంక్షేమ అధికారి ఎస్ . నాగరాజు ఆధ్వర్యంలో శనివారం ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాల్లో విద్యార్థులు క్రమశిక్షణతో పాటు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించిందని సూచించారు . దీంతోపాటు తమ సంక్షేమ వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా తాము విద్యార్థులకు తెలియజేస్తామని పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం బాగుంటుందని సూచిస్తూనే ప్రభుత్వం కల్పిస్తున్న వసతి గృహాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఆయన వెంట ఏ టు వసతి గృహ సంక్షేమ అధికారి బి .దిలీప్ కుమార్ ఉన్నారు.




# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

- చెక్ అందచేసిన పదో వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాచిమంచి చంద్రశేఖర్.

నీలగిరి వార్త,హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో శనివారం అనంతుల అనురాధ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ 36,000 రూపాయలను పదో వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బాచిమంచి చంద్రశేఖర్ అందజేశారు.కొంతకాలం క్రితం క్రిందపడి కాలర్ బోన్ విరగడంతో వైద్యం చేయించుకున్న అనంతుల అనురాధ హుజూర్ నగర్ శాసన సభ్యుడు,రాష్ట్ర మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో 36,000 వేల రూపాయలు మంజూరైనాయి. ఈ సందర్భంగా అనంతుల అనురాధ మాట్లాడుతూ తనకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుండి 36,వేల రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంజూరు చేయించినందుకు రాష్ట్ర మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తంకుమార్ రెడ్డి కి, తనకు సహకారం అందించిన పదో వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బాచిమంచి చంద్రశేఖర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతోమంది జీవితాలలో వెలుగు నిండుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాచిమంచి వెంకటేశ్వర్లు (కొండయ్య),పులిచింతల సత్యనారాయణ రెడ్డి,దేవరం సురేష్ రెడ్డి, కంచర్ల అరవింద్ రెడ్డి,కంచర్ల నర్సిరెడ్డి, తాటి శేఖర్ రెడ్డి,మునావర్ రాజా,తాటి నరేందర్ రెడ్డి,కొట్టు చరణ్,పులిచింతల లక్ష్మీనరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాద బాలుడికి ఆర్థిక సహాయం

- 1,35,000 దేవరకొండ స్వర్ణకార సభ్యులు మిత్రులు
- 10 వేల రూపాయలు పార్వతీపుత్ర హెల్పింగ్ హాండ్స్ పోలేపల్లి అందజేత ఏంటీ

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలో ముప్పవరం రవి కుమారుడు తనీష్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై వెంటిలేటర్ పై హైదరాబాదులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాబు ఆరోగ్యంగా తిరిగి రావాలని కోరుతూ దేవరకొండ స్వర్ణకార సభ్యులు మిత్రులు కలిసి 1,35 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందించారు. వీరితోపాటు పార్వతీపుత్ర హెల్పింగ్ హాండ్స్ పోలేపల్లి వారు సైతం 10,000 రూపాయలను అందించారు. గన్నోజు సంతోష్, తల్లోజు ఆంజనేయ చారి, కటకం నరసింహ చారి, తల్లోజు నందమాచారి, వంగాల హరీష్ చారి లు ఉన్నారు.



# ఇరాన్ ఇజ్రాయిల్ యుద్ధ నివారణకు శాంతి చర్చలకు ప్రపంచ దేశాలు చొరవ తీసుకోవాలి

- బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 7

మునగాల:ఇరాన్ ఇజ్రాయిల్ మధ్య యుద్ధ వాతావరణం లో ఎంతోమంది పసిపిల్లలు అభాగ్యులు చనిపోతున్నారని బీ.సీ.విద్యార్థి సంఘం జాతీయప్రధానకార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ఆవేదన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరాన్ ఇజ్రాయిల్ అమెరికా యుద్ధం కారణంగా ఆర్థికంగా ప్రపంచ దేశాలు తీవ్రంగా నష్టపోతున్నాయని ఈ విషయం మీద ప్రపంచ దేశాలు భారతదేశం చొరవ తీసుకొని శాంతి చర్చలు జరిపి యుద్ధాన్ని ఆపివేయాలని సూచించారు శాంతియుత వాతావరణం ఉంటేనే ప్రపంచ దేశాల అభివృద్ధి సాధ్యమని యుద్ధ వాతావరణం కారణంగా ఆస్తి ప్రాణ నష్టాలు జరుగుతాయని ఇప్పటికైనా భారతదేశం శాంతి చర్చల ద్వారా యుద్ధమేఘాలను ఆపవేయాలని అన్నారు.



# రోడ్డు ప్రమాద బాలుడికి 20,000 ఆర్థిక సహాయం అందించిన కిషన్ నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై ప్రాణపాయ స్థితిలో వెంటిలేటర్పై చికిత్స పొందుతున్న ముప్పవరం తనీష్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడాలని కోరుతూ వైద్య ఖర్చుల నిమిత్తం తన వంతుగా 20 వేల రూపాయలను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీటీసీ నేనావత్ కిషన్ నాయక్ కుటుంబ సభ్యులకు అందించారు. డిశ్చార్జి వరకు మళ్లీ వచ్చి డిస్కౌంట్ ఇప్పిస్తా తిరిగి మళ్ళీ కొంత డబ్బును అందజేస్తానని తెలిపారు. ఆరోగ్యం కుదుటపడిన తర్వాత ఆసుపత్రి ఖర్చులు తగ్గించి అండగా ఉంటానని తెలిపారు. ఆయన వెంట జంగయ్య, ప్రిన్సిపాల్ కిరణ్, లు ఉన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- మహిళా విద్యతోనే సమాజానికి మేలు......
- సీనియర్ సివిల్ జడ్జి సురేష్.....
- మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం.....

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 07

మునగాల:మహిళా విద్యతోనే సమాజానికి మేలు జరుగుతుందని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కోదాడ కోర్టులో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నేడు ప్రపంచవ్యాప్తంగా మహిళలు అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా నిలుస్తున్నారని ఆయన కొనియాడారు. ముఖ్యంగా భారతదేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వంటి వారు దేశాన్ని శక్తివంతంగా మారుస్తున్నారని పేర్కొన్నారు. చట్టసభలు, సైనిక మరియు న్యాయ వ్యవస్థల్లో మహిళలకు సమాన వాటా లభిస్తోందని తెలిపారు.ఈకార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆర్. రామకృష్ణ, మహిళా ప్రతినిధి ధనలక్ష్మి, న్యాయవాదులు హేమలత, శిల్ప, కోర్టు సూపరింటెండెంట్ రజిని, సీనియర్ న్యాయవాదులు పద్మ,రంగారావు, గట్ల నరసింహారావు,శరత్ బాబు, రాజన్న, దావీదు, రామ్ రెడ్డి, గోవర్ధన్, మందా వెంకటేశ్వర్లు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# తొగర్రాయిలో ఉచిత వైద్య శిబిరం, 400 మందికి పరీక్షలు

- స్వర్ణ భారతి ట్రస్టు ఆధ్వర్యంలో పేదలకు ఉచిత వైద్య శిబిరం......

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 07

మునగాల:పేద ప్రజల ఆరోగ్యంపై స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ చూపుతున్న శ్రద్ధ అభినందనీయమని సర్పంచ్ లిక్కి గురవమ్మ అన్నారు. శనివారం మండలంలోని తొగర్రాయి గ్రామంలో యశోద హాస్పిటల్ మరియు జంపాల ఫౌండేషన్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 400 మందికి బీపీ, షుగర్, ఈసీజీ, 2డీ ఎకో, థైరాయిడ్ పరీక్షలు ఉచితంగా చేసి మందులు పంపిణీ చేశారు. ఇటువంటి శిబిరాలు గ్రామీణ ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అమరబోయిన ఉమామహేశ్వరి, జంపాల శ్రీనివాస్, తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు, ట్రస్టు ప్రధాన కార్యదర్శి చారు గండ్ల ప్రవీణ, రాజశేఖర్, హైమావతి, శ్రీనివాసరావు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



# భౌతిక శాస్త్ర సూత్రాల ప్రకారమే దేవాలయాల నిర్మాణం

- కె.యూ ప్రొఫెసర్ జి.మంజుల - ముగిసిన రెండు రోజుల జాతీయ సదస్సు

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం...





ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో భౌతిక శాస్త్ర సూత్రాల ప్రకారమే తెలంగాణలో దేవాలయాల నిర్మాణం జరిగిందని కాకతీయ యూనివర్సిటీ భౌతిక శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ జి.మంజుల అన్నారు. పి.ఎం.ఉషా(రూసా)మరియు ఉన్నత విద్యా మండలి సౌజన్యంతో నేలకొండపల్లి భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కళాశాల సెమినార్ హాల్లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ సదస్సు శనివారం సాయంత్రం ముగిసింది. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి అధ్యక్షతన జరిగిన ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. నాటి నిర్మాణాల విశిష్టతను నేటితరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మానవ పరిణామ క్రమంలో సంభవించే మార్పులను సరిగా అర్థం చేసుకోవడానికి ఆధునిక శాస్త్రవేత్తలు,మనోవిజ్ఞాన శాస్త్రవేత్తలు, చరిత్రకారులు పరస్పర సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు పరిశోధనలపై మరింత దృష్టి సారించాలని సూచించారు. విశిష్ట అతిథిగా హాజరైన యువ చరిత్రకారుడు, టార్చ్ సెక్రటరీ అరవింద్ ఆర్య మాట్లాడుతూ వాస్తవికమైన చరిత్రను వెలికితీయాలని చరిత్రను వక్రీకరించకూడదన్నారు.అదే విధంగా తెలంగాణలో అద్భుతమైన వారసత్వ సంపద, దేవాలయాలు, శిల్పకళా సంపద ఉన్నాయన్నారు. వాటి ఔన్నత్యాన్ని గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలియజేశారు. విద్యార్థులు పరిశోధన పట్ల ఆసక్తి కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు ఏకాగ్రతను కలిగి ఉండాలని,ఆధునిక ధోరణులకు అలవాటు పడి విలువైన సమయాన్ని వృధా చేయరాదన్నారు. సోషల్ మీడియాకు అలవాటు పడకుండా పుస్తకాలు చదవాలన్నారు. వచ్చిన అవకాశాలను అందుపుచ్చుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశానికి హాజరైన మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యప్రసాద్ కళాశాల స్థాపించిన తొలి రోజుల నాటి పరిస్థితులను వివరించారు.

### సైన్స్ సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడాలి

సైన్స్ పరిశోధనలు సమాజ శ్రేయస్సుకు ఉపయోగ పడాలని నేలకొండపల్లి ప్రకృతి ఆశ్రమ వ్యవస్థాపకులు డాక్టర్ రామచంద్ర రావు అన్నారు. రెండో రోజు ముగింపు సమావేశానికి ప్రత్యేక అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ... సైన్స్ తో జీవితానికి ఉన్న పార్శ్వాలను ఈ సదస్సు కల్పించిందన్నారు. ఈ తరం విద్యార్థులకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయన్నారు. మధ్యయుగంలో శాస్త్రీయ పరిశోధనలు చేసినందుకు ప్రతిఫలంగా మేధావులకు, శాస్త్రవేత్తలకు శిక్షలు వేసేవారని, కానీ నేడు జ్ఞానం ఉన్నవారికి గౌరవం ఇవ్వాలన్నారు. విద్యార్థులు అధ్యాపకుల, మేధావుల బోధనలు విని పాటించాలన్నారు. అదేవిధంగా సమాజంలో నూతన ఆవిష్కరణలు చేసే వారి మీద బాధ్యత ఉంటుందన్నారు. సైన్స్ పేరుతో అనేక మోసాలు జరుగుతున్నాయని వాటిని జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. ఈ కాన్ఫరెన్స్ ద్వారా విద్యార్థులు వారి లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. విద్యార్థులు ఎంచుకున్న రంగంలో ధైర్యంగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు....ఈ సమావేశంలో నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి శీలం వెంకటమ్మ మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యాసంస్థలలో నాణ్యమైన విద్య అందుతుందన్నారు. కావున విద్యార్థులు ప్రభుత్వ విద్యాసంస్థలలోనే చదవాలన్నారు. అదేవిధంగా విద్యార్థులు మోటార్ బైకులు నడిపేటప్పుడు అతివేగంగా నడపరాదని సూచించారు. సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ... సదస్సులో వివిధ విశ్వవిద్యాలయాలు కళాశాలలు, ఐఐటి హైదరాబాద్ మొదలగు విద్యాసంస్థల నుండి మొత్తం 60 కి పైగా పరిశోధన పత్రాలు సమర్పించారన్నారు. ఈ కళాశాలలో నిర్వహించిన మొదటి జాతీయ సదస్సు విజయవంతం అయిందన్నారు. ఈ ముగింపు సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. వెంకటేశ్వర రెడ్డి, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. రమేష్, ఇతర అధ్యాపక బృందం అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు...

# డిజిటల్ పంటల సర్వేను శరవేగంగా పూర్తి చేయాలి

కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో డిజిటల్ పంటల సర్వేను శర వేగంగా పూర్తి చేయాలని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు యం. సతీష్ సూచించారు. మండలం లోని ముజ్జుగూడెం, బైరవునిపల్లి లో పంటల సర్వే నమోదు ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వాలంటీర్లకు పలు సూచనలు చేశారు. స్థానిక రైతు పొలంపల్లి నాగేశ్వరరావు నూతనంగా సాగు చేస్తున్న జాన్ 75 అనే వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన చూట్లాడారు. పాలేరు డివిజన్ లో డిజబల్ పంటల సర్వేను సకాలంలో పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో పంటల నమోదు ను ఎప్పటికప్పుడు ఏదోలు పర్యవేక్షించాలని సూచించారు. వరి పంబల తెగుళ్లపై అప్రమతగా ఉండాలనీ సూచించారు. అనంతరం రైతు వేదిక లో చెత్త చెదారం ను తొలిగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నెలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం రాద, వ్యవసాయ విస్తరణాధికారులు, రైతులు, పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుడు గా మారిన ఎంపీడీఓ యర్రయ్య

పాఠశాల తరగతి గదులు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

ఎక్కడా చెత్త కనిపించకుండా.. క్లీన్ పాఠశాలలు గా ఉండాలి

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం..

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి లో ఎంపీడీఓ యం.యర్రయ్య ఉపాధ్యాయుడు గా మారి.. పాఠాలు బోధించారు... విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు... నోట్ పుస్తకాలను తనిఖీ చేశారు. బోర్డు పై అక్షరాలు వ్రాసి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారి తో పాటు కలిసి బోజనాలు చేశారు. నేలకొండపల్లి మండలం లోని ముజ్జుగూడెం ప్రాథమిక పాఠశాలను శనివారం ఎంపీడీఓ యం యర్రయ్య తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. తరగతి గదులకు వెళ్లి ఉపాద్యాయుడు మారి విద్యార్థులకు పాఠాలు భోధించారు. బోర్డు పై వ్యాక్యం వాస్ విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. వారి సామర్థ్యాలను పరిశీలించారు.

భోధన గురించి విద్యార్థుల పలు విషయాలు అడిగి వివరాలు సేకరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించాడు. ఏ తరగతి గదిలో కూడ వ్యర్థాలు కనిపించవద్దన్నారు. టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఇంటి వద్ద ఉన్నామనే భావన కలిగేలా పాఠశాలలు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాదిరాల. బితిరావు, సర్పంచ్ బోడ్డు వసంత, పాఠశాల ఉపాధ్యాయలు పాలుగోన్నారు..



# ఎంజీఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

సూపరింటెండెంట్ డా. హరీష్ చంద్రారెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త




వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌లో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. శనివారం న పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (×చీఖజ) ఎంజీఎం బ్రాంచ్ కమిటీ ు+ూూ వరంగల్, హన్మకొండ జిల్లాల కమిటీల ఆధ్వర్యంలో అధ్యక్షురాలు శాంతి కుమారి అధ్యక్షతన ఎంజీఎం అకాడమిక్ హాల్లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంజీఎం సూపరింటెండెంట్ డా. హరీష్ చంద్రా రెడ్డి హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా పీసీసీ జనరల్ సెక్రటరీ బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంజీఎం జూ=మీలు డా. అశ్విని కుమార్, డా. మమత, డా. రాంబాబు, డా. శ్రీనివాస్, ×చీఖజ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ బత్తిని సుదర్శన్ గౌడ్, రాష్ట్ర ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్ బాబు, వరంగల్ జిల్లా అధ్యక్షులు నార్ల వేణు, కార్యదర్శి రాజేందర్, జాయింట్ కోశాధికారి సృజన, హన్మకొండ జిల్లా కార్యదర్శి సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శైలజ, సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ నళిని, ఫార్మసీ కౌన్సిల్ మాజీ ఉపాధ్యక్షులు ఉప్పు భాస్కర్ రావు, ×చీఖజ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎ. సరళా రాణి, జనరల్ సెక్రటరీ ఎం. ప్రీతి సజిని, వర్కింగ్ ప్రెసిడెంట్ కొడిపాక కార్తీక్, కోశాధికారి ఎండి సల్మా, ఉపాధ్యక్షురాలు ఎస్. రాజ్యలక్ష్మి,బి. సుజాత, బిక్షపతి, వెంకన్న, సునీత, ముఖ్య సలహాదారు జి. ప్రేమలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డా. హరీష్ చంద్రారెడ్డి మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో విశేషంగా రాణిస్తున్నారని, మహిళల సాధికారతకు సమాజం మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఎంజీఎం హాస్పిటల్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తాను కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, మహిళల సాధికారత దేశ ప్రగతికి పునాది అని అన్నారు. ×చీఖజ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ు+ూూ రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ×చీఖజ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఉద్యోగులకు సంబంధించినౡ=జ, పెండింగ్ ణూలు, పెండింగ్ బిల్లులు తదితర సమస్యలను ప్రభుత్వం త్వరలోనే పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు కార్యక్రమానికి హాజరైన మహిళా ఉద్యోగినులను శాలువాలు, పూల బొకేలు మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఐ యన్ టీ యూ సి ఎంజీఎం ఉద్యోగులు, నర్సింగ్ సిబ్బంది,వరంగల్‌హనుమకొండ జిల్లాల ఫార్మసీ ఆఫీసర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు

ఖమ్మం రూరల్, నీలగిరి వార్త మార్చి 7:

రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థుల వీడ్కోలు సమావేశం ప్రధానోపాధ్యాయులు ఆమంచి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ రూరల్ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి జగదీష్,సర్పంచ్ బండి సతీష్,ఉప సర్పంచ్ షేక్ దావూద్,మాజీ ఏఎపిసి చైర్మన్ పప్పుల విజయ,మాజీ ఎస్ ఎం సి చైర్మన్ పప్పుల రమణ,మాజీ జెడ్పీటీసీ పెరుమాళ్లపల్లి మోహనరావు లు మాట్లాడుతూ...విద్యార్థులకు అవసరమయ్యే అన్ని సౌకర్యాలు ప్రతి సంవత్సరం కల్పిస్తున్నామని,గత ఏడాది 10వ తరగతి లో 100శాతం ఉత్తీర్ణత సాధించామని వారందరికీ ఇచ్చిన మాట ప్రకారం ప్రోత్సాహకాలను,నగదు బహుమతులను అందజేశామని, ఈ సంవత్సరం కూడా మంచిగా చదువుకొని గ్రామానికి,గురువులకు,తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పప్పుల రమాదేవి రిటైర్డ్ ఉద్యోగి ప్రతి సంవత్సరంలానే ఈసారి కూడా విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్ లు ,పెన్నులు అందించారు. గతేడాది ఉత్తీర్ణత సాధించిన మొదటి,రెండవ,మూడవ స్థానంలోని విద్యార్థులకు మాజీ జెడ్పీటీసీ మోహనరావు 3వేల 500 నగదును అందజేశారు. 2వ వార్డు సభ్యులు తంగెళ్లపల్లి నారాయణమ్మ విద్యార్థులకు కంపాస్ బాక్స్, స్కేల్స్,పెన్సిల్స్ అందజేశారు. అలాగే కొత్తగా ఎన్నికైన ఏఎ పిసి చైర్మన్ రమాదేవి కి స్వాగతం పలుకుతూ మాజీ చైర్మన్ విజయకు వీడ్కోలు సన్మానం చేసిన అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగులమీరా,సీనియర్ జర్నలిస్ట్ వేణుగోపాల్,రిటైర్డ్ ఆర్.ఐ. కనకయ్య,ఉపాధ్యాయులు సతీష్,పార్వతి,కమల,వార్డు సభ్యులు కందుల భాస్కర్,గుండె తిరపయ్య, మోత్కురి లక్ష్మయ్య,విద్యార్థిని,విద్యార్థులు,ఆఫీస్ సబార్డినేట్ రఫీ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన తో గ్రామాల అభివృద్ధి

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం..

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమంతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని మంగాపురంతండా సర్పంచ్ ధీరావత్ అశోక్తేణి పేర్కొన్నారు. శనివారం రెండో రోజు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ను విజయవంతం చేయాలని కోరారు. 90 రోజుల పాటు జరిగే అభివృద్ధి కార్యక్రమాలతో పల్లెలు రూపురేఖలు మారనున్నాయని అన్నారు. గ్రామాభివృద్ధికి. రాజకీయాలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలనీ "సూచించారు. ఈ కార్యక్రమంలో చెరువుమాచారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, ఉప "సర్పంచ్ డి.నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రాడాకృష్ణ వార్డు 'సభ్యులు, సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు...



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించండి

## హనుమకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

## దీర్ఘకాలం పన్నులు చెల్లించని గృహాన్ని సీజ్ చేసిన అధికారులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ నేడోక ప్రకటన లో నగర ప్రజలను కోరారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సం. ముగింపునకు గడువు సమీపిస్తుండడం తో ఆస్తి, నల్లా పన్నులు చెల్లించి కార్పొరేషన్ కు ఆర్థిక తోడ్పాటు అందించాలని కోరారు. శనివారం ఖాజీపేట సర్కిల్ పరిధి లో సుదీర్ఘం గా పన్ను చెల్లించకుండా ఉన్న గృహాన్ని జిల్లా కలెక్టర్/ కమిషనర్ ఆదేశాల మేరకు సీజ్ చేసినట్లు డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధి లో దీర్ఘ కాలం పన్నులు చెల్లించకుండా ఉన్న గృహ యాజమాన్యాలకు పన్ను చెల్లించాలని కోరుతూ నోటీసులు అందజేయడం జరిగిందని ఐనను పన్ను లు చెల్లించని గృహాలను జిల్లా కలెక్టర్/ కమిషనర్ ఆదేశాల మేరకు సీజ్ చేయడం జరుగుతుందని కావున ప్రజలు సహకరించి సకాలం లో పన్నులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ అధికారులు బాకం సంతోష్ శేహజాది బేగం ఎస్ ఎఫ్ ఓ రాజేశ్వర్ రావు ఆర్ ఐ నరేష్ తో పాటు టాక్స్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.




# శ్రీ భద్రకాళి దేవస్థానంలో శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరించిన

## - బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త


శ్రీ సోమేశ్వర ఆస్ట్రాలజికల్ సెంటర్ వ్యవస్థాపకుడు స్వర్ణకంకణదారి , జ్యోతిష్య బ్రహ్మ శివశ్రీ కాళేశ్వరం సుమన్ శర్మ రూపొందించిన శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగాన్ని భద్రకాళి దేవస్థానంలో అమ్మవారి సన్నిధానంలో వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది. పూజ అనంతరం మొదటి పంచాంగము ఆగమ సామ్రాట్ భద్రకాళి శేషు కి ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సుమన్ శర్మ మాట్లాడుతూ మన హిందూ జీవన సాంప్రదాయ విధానంలో ఉగాది పండుగకు ప్రత్యేకమైన స్థానం ఉన్నది. తిథి వారము నక్షత్రము యోగము కరణముల గురించి సవివరముగా తెలియజేసేదే పంచాంగం అని మరియు భారతీయ జీవన సంస్కృతిలో వేదములు షట్ శాస్త్రములు చాలా ముఖ్యమైనవి. వేద పురుషుని కంగభూతములైన శాస్త్రములు శిక్ష , కల్పము , వ్యాకరణము, నిరుక్తము , చందస్సు జ్యోతిష్యం. " జ్యోతిషాం అయనం చక్షుః " వేద పురుషునికి జ్యోతిష్య శాస్త్రము కన్నులాంటిది. " జ్యోతిసాం సూర్యాది గ్రహాణాం బోధకం శాస్త్రమ్ " జ్యోతిష్యమునకు సాక్షిభూతములు సూర్యచంద్రులు కాల గణనమునకు పంచాంగము ఆధారభూతము కాగలదు. ఇది ఒక విస్తృత విశ్వగోళ శాస్త్ర రహస్యము. భారతీయ ఆర్ష విద్యలపట్ల గౌరవమున్న ప్రతి మానవుడు పంచాంగాన్ని అభిమానించాలి ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ కూడా ఆయురారోగ్యాలతో ఉండాలని , ధరలన్నీ కూడా నియంత్రలో ఉండాలని , ప్రభువుల మధ్య మంచి స్నేహ భావము ఉండాలని , పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని , ఏలాంటి భయంకరమైన యుద్ధాలు జరగకుండా ప్రజలందరూ సంతోషంగా ప్రశాంతముగా ఉండాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నాము అనంతరం గంట రవికుమార్ మాట్లాడుతూ ప్రముఖ జ్యోతిష్య పండితులు డాక్టర్ కాళేశ్వరం సుమన్ శర్మ జ్యోతిష్య శాస్త్రంలో విశేష అనుభవం కలిగిన నిపుణులని, ఆయన జ్యోతిష్య శాస్త్రంలో 'ట్రిపుల్ పిహెచ్‌డి' చేసిన మహా పండితులుగా పేరుగాంచిన మహానుభావుడని, సుమన్ శర్మ



జ్యోతిష్యం మాత్రమే కాకుండా వాస్తు, సంఖ్యాశాస్త్రం, వైద్య జ్యోతిష్యం వంటి అనేక విభాగాల్లో దిగ్గజం అని కొనియాడారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ కూడా ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని, ప్రజలందరూ సంతోషంగా ప్రశాంతముగా ఉండాలని ఓరుగల్లు ఇలవేల్పు శ్రీ భద్రకాళి అమ్మవారిని కోరుకోవడం జరిగింది.

# మహిళను గౌరవించే సమాజమే నిజమైన అభివృద్ధి సాధిస్తుంది

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



మహిళా దినోత్సవం ప్రపంచంలో ప్రతి సంవత్సరం మార్చి 8న ను ఎంతో ఘనంగా జరుపుకుంటారు. ఈ రోజు మహిళల హక్కులు, గౌరవం, సమానత్వం వారి సాధనలను గుర్తు చేసుకునే ప్రత్యేకమైన రోజు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర చాలా ముఖ్యమైనది. కుటుంబాన్ని చూసుకోవడం నుండి దేశాభివృద్ధి వరకు మహిళలు ప్రతి రంగంలో గొప్ప కృషి చేస్తున్నారు. పూర్వకాలంలో మహిళలకు సమాజంలో సమాన హక్కులు లేవు. చదువు, ఉద్యోగం, నిర్ణయాలు తీసుకోవడం వంటి విషయాల్లో వారికి అవకాశాలు చాలా తక్కువగా ఉండేవి. కానీ కాలక్రమేణా మహిళలు తమ హక్కుల కోసం పోరాడి సమాన అవకాశాలను సాధించారు. అందుకే మహిళా దినోత్సవం మహిళల సాధనలను గుర్తించి వారికి గౌరవం ఇవ్వడానికి జరుపుకుంటారు. ఇప్పటి రోజుల్లో మహిళలు విద్య, వైద్యం, విజ్ఞానం, రాజకీయాలు, క్రీడలు, వ్యాపారం వంటి అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారు. భారతదేశంలో కూడా మహిళలు గొప్ప విజయాలను సాధించారు. ఉదాహరణకు, భారతదేశపు మొదటి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ అంతరిక్షంలోకి వెళ్లిన తొలి భారతీయ మహిళ కల్పనా చావ్లా అలాగే భారతదేశపు మొదటి మహిళా రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ వంటి వారు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారు. మహిళలు కేవలం కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. ఒక మహిళ చదువుకుంటే ఒక కుటుంబం అభివృద్ధి చెందుతుంది అని పెద్దలు చెబుతారు. అందుకే మహిళలకు విద్య సమాన అవకాశాలు ఇవ్వడం చాలా అవసరం. మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. మహిళల విజయాలను స్మరించుకుంటూ ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. మహిళల పట్ల గౌరవం చూపించాలని, వారి హక్కులను కాపాడాలని ఈ రోజు మనకు గుర్తు చేస్తుంది. మొత్తంగా చెప్పాలంటే, మహిళలు సమాజానికి వెన్నెముకలాంటివారు. వారి కృషి లేకుండా సమాజం ముందుకు సాగదు. కాబట్టి ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించి, వారికి సమాన అవకాశాలు కల్పించాలి. అప్పుడు మాత్రమే సమానత్వంతో కూడిన మంచి సమాజాన్ని నిర్మించగలం. "మహిళను గౌరవించే సమాజమే నిజమైన అభివృద్ధి సాధిస్తుంది.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొన్న

## మంత్రి కొండా సురేఖ తో గుండు చందన పూర్ణచందర్.

## 42వ డివిజన్లోని 5 గురు ముస్లిం మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

డివిజన్లోని ఆర్పీలు, ఓబీలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా ఉద్యోగులు, మహిళా పారిశుధ్య కార్మికులను సన్మానించిన గుండు చందన పూర్ణచందర్. వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ అన్నారు. మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రోజున ఉదయం 11 గంటలకు శివనగర్ సాయి కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ మురలీధర్ రావు, గౌరవ అతిథిగా గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ప్రత్యేక అతిథిగా జిల్లా కలెక్టర్ సత్యశారద, జి డబ్ల్యూ ఎం సి డిప్యూటీ కమిషనర్ ప్రసన్నా రాణి, జిల్లా మైనార్టీ మేనేజర్ డాక్టర్ రమేష్ తో పాటు 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, ఇతర కార్పొరేటర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కొరకు మహిళలు స్వయం ఉపాధి పొందడానికి గాను తెలంగాణ రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతున్నదని అన్నారు. గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ వరంగల్ నగరంలోని మహిళా సోదరీమణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా 42వ డివిజన్ కు సంబంధించిన 5 గురు ముస్లిం మైనార్టీ మహిళలకు మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ ల చేతుల మీదుగా ఉచితంగా కుట్టు మిషన్ల అందించినారు. అనంతరం మంత్రి ఆదేశానుసారం 42 డివిజన్లోని జి డబ్ల్యూ ఎం సి మెప్మా కు చెందిన ఆర్ పి లను, ఓబి లను, అంగన్వాడి టీచర్లను, ఆశా ఉద్యోగులను, పారిశుద్ధ్య మహిళా కార్మికులను కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మంతెన సునీత, మునుకుంట్ల విజయ లను కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ శాలువాలతో సత్కరించి సన్మానం చేసినారు. ఆర్పీలు, ఓబీలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా ఉద్యోగులు, మహిళా పారిశుధ్య కార్మికులందరూ కలిసి 42 డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ ని శాలువాలతో సత్కరించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మంతెన సునీత, మునుకుంట్ల విజయ,





శానిటరీ జవాన్ అశోక్ లతోపాటు మెప్మా కు చెందిన ఆర్పిలు, ఓబీలు, అంగన్వాడి టీచర్లు, ఆశా ఉద్యోగులు, మహిళా పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని

## కేంద్ర ప్రభుత్వ డిమాండ్ చేసిన రాజనాల శ్రీహరి


వరంగల్ బ్యూరో నీలగిరి వార్త




శనివారం కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ పై పెంచిన ధరలపై రాజనాల శ్రీహరి మాట్లాడుతు 2014 లో 420 రూపాయలు ఇంటి సిలిండర్ అంటే డమాస్టిక్ ఇప్పుడు బిజెపి ప్రభుత్వం వచ్చినాక 920 రూపాయలు ఇప్పుడు మళ్లీ అదనంగా 60 రూపాయలు పెంచితే రూపాలలో పెంచుతున్నారు తగ్గిస్తే పైసల్లో తగ్గిస్తున్నారు అని రాజనాల శ్రీహరి అన్నారు. ఒకపక్క చిరు వ్యాపారులకు పేద ప్రజలకు వ్యాపార లేక అప్పులపై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిలో ప్రజలు ఉన్నారు ఈ క్రమంలో గ్యాస్ సిలిండర్ ధర పెంచడం ప్రజలకు ఆగ్రహం గురి అయినారు కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డ రాజనాల శ్రీహరి తక్షణమే పెంచిన సిలిండర్ ధరపై ఉపసర్వించుకోవాలి అని అన్నారు. లేని పక్షంలో బిజెపి పార్టీ కార్యాలను ముట్టడిస్తామని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి అన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో 9 నుండి అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త




హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 9 నుండి 13 వరకు 5 రోజులపాటు అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్, సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. శనివారం కళాశాలలోని తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఈ 5 రోజుల అధ్యాపక అభివృద్ధి కార్యక్రమంలో ఇంటర్ డిసిప్లినరీ సైన్స్ విభాగాలకు చెందిన అధ్యాపకులు పాల్గొనే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా లెక్కలు, కంప్యూటర్ సైన్స్ విభాగాలకు చెందిన అధ్యాపకులకు ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉండదని తెలిపారు. ఫార్మసీ విభాగం అధ్యాపకులు కూడా ఇందులో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా కేయూ ఉపకులపతి ప్రొఫెసర్ కె. ప్రతాపరెడ్డి హాజరవుతారని తెలిపారు. ప్రధాన వక్తగా తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ జనరల్ సెక్రటరీ ప్రొఫెసర్ సత్యనారాయణ పాల్గొననున్నారు. అదేవిధంగా తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ సి. హెచ్. మోహన్ రావు, స్టేట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ సౌందర్య జోషి, అకాడమీ ఆఫ్ సైన్స్ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ సంజీవరెడ్డి, ప్రొఫెసర్ ఎస్.ఎం. రెడ్డి, ప్రొఫెసర్ హనుమంతు, ప్రొఫెసర్ వాసుదేవ రెడ్డి పాల్గొననున్నారు. ప్రారంభ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షత వహిస్తారు. ఈ 5 రోజుల కార్యక్రమంలో మారుతున్న శాస్త్ర సాంకేతిక పరిణామాల నేపథ్యంలో అధ్యాపకులకు ఆధునిక బోధనా విధానాలు, మౌలిక పరిశోధనా పద్ధతులపై అవగాహన కలిగించే అవకాశం ఉంటుందని ప్రొఫెసర్ జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమం ప్రతి అధ్యాపకునికి విజ్ఞాన విస్తరణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు వివిధ ప్రాంతాల నుండి మొత్తం 110 మంది ప్రతినిధులు నమోదు చేసుకున్నారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ రెహ్మాన్, విభాగ అధ్యాపకులు డాక్టర్ ఉష, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ వాణి, దేవేందర్, సతీష్, పి.ఆర్.ఓ డాక్టర్ ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ ఏరియా అంగన్ వాడీ కేంద్రంలో అన్నప్రాశన, శ్రీమంతం కార్యక్రమాలు

## 22 వ వార్డ్ కౌన్సిలర్ ఇప్పపూల మమత - అజయ్

## తల్లీబిడ్డల ఆరోగ్యమే సమాజానికి శ్రీరామరక్ష

## ఐసిడిఎస్ వేములవాడ సీడీపీఓ సౌందర్య

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మహిళా శిశు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో విజయవంతంగా కొనసాగుతున్నాయి శనివారం వేములవాడ పట్టణంలోని 22వ వార్డు అంగన్వాడీ కేంద్రం ఒక చిన్నపాటి పండుగ వాతావరణాన్ని తలపించింది. స్థానిక కౌన్సిలర్ ఇప్పపూల మమత అజయ్ ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాశన, గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో భాగంగా ఐదు నెలలు నిండిన చిన్నారులకు పౌష్టికాహారంతో కూడిన తొలి ముద్దను తినిపించి అన్నప్రాశన చేశారు. అదేవిధంగా, గర్భిణీలకు సాంప్రదాయబద్ధంగా శ్రీమంతం నిర్వహించి, పండ్లు, పూలు మరియు పౌష్టికాహార కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఇప్పపూల మమతమాట్లాడుతూ, తల్లీబిడ్డల ఆరోగ్యమే సమాజానికి శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తూ చిన్నారుల బరువును ప్రతిరోజూ రికార్డుల్లో నమోదు చేస్తూ, వారి ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. మూడు నెలలు నిండిన గర్భిణీలందరూ తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. గర్భిణీలకు అవసరమైన ఆరోగ్య జాగ్రత్తలను వివరించడంతో పాటు, వారికి బలవర్ధకమైన ఆహారాన్ని ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోందని గుర్తుచేశారు మరియు 22 వ వార్డ్ కౌన్సిలర్ ఇప్పపూల మమత అజయ్ లకు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వార్డు మహిళలు, చిన్నారుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



కార్యక్రమంలో సిడిపిఓ సౌందర్య, అంగన్వాడీ టీచర్ రజిత ఆయ గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయినిలకు సన్మానం

## ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని సనుగుల ప్రాథమిక పాఠశాల లో మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయినిలకు శాలువాలతో ఘన సన్మానం చేయడం జరిగినది ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల సాధికారత, సమాన హక్కులు మరియు సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రను గుర్తు చేసుకుంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహించారు మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, కుటుంబం నుండి దేశ అభివృద్ధి వరకు ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటుతున్నారని తెలిపారు. విద్య, ఉపాధి, రాజకీయాలు, విజ్ఞానం, క్రీడలు వంటి అన్ని రంగాలలో మహిళలు ముందంజలో ఉండటం గర్వకారణమని పేర్కొన్నారు. మహిళల హక్కులను పరిరక్షించడం, వారికి సమాన అవకాశాలు కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరియు విద్యాపరంగా మరింత అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా మహిళల సాధికారత కోసం అందరూ కలిసి పనిచేయాలని, మహిళలను గౌరవించడం ద్వారా సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల పోరాటాలకు గుర్తింపుగా వారి విజయాలను స్మరించుకునే ముఖ్యమైన రోజుగా నిలుస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాతరి నాగమణి, చింతల హారిష్మ, మాదవి, నవ్యలు తదితరులు పాల్గొన్నారు





# స్కై స్కూల్లో ఘనంగా మహిళా దినోత్సవం

## - మహిళా ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు

## బహుమతులు అందజేత కరస్పాండెంట్ మహేష్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని సాయినగర్‌లో ఉన్న స్కై స్కూల్ లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా పలు క్రీడా పోటీలు నిర్వహించారు. విద్యార్థుల ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో నిత్యం పాఠాలు బోధిస్తూ బిజీగా ఉండే మహిళా ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ ఆసరి మహేష్ మాట్లాడుతూ కుటుంబ పోషణలోనే కాకుండా సమాజ అభివృద్ధిలో కూడా మహిళల పాత్ర ఎంతో గొప్పదని తెలిపారు. విద్య, ఉద్యోగం, సేవా రంగాల్లో మహిళలు ముందుకు సాగుతూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. మహిళల సాధికారతే సమాజ పురోగతికి మూలమని పేర్కొన్నారు. అనంతరం పోటీల్లో విజయం సాధించిన మహిళా ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొని మహిళా ఉపాధ్యాయులను అభినందించారు.




# నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచుల శిక్షణ కార్యక్రమం ముగింపు

**కోటగిరి, మార్చి 7, నీలగిరి వార్త ప్రతినిధి.**

బోధన్ డివిజన్ కేంద్రంలో ఉన్న 150 సర్పంచ్లకు. నిజామాబాద్ లోని న్యాక్ సెంటర్లో శిక్షణ తీసుకొని శనివారంతో ముగింపు జరిగింది ఈ సందర్భంగా సర్పంచులు గ్రామాల్లో చేయవలసిన పనుల గురించి వాటి అంశాలపై అవగాహన కల్పించారని , సర్పంచులు నిధులను ఏ విధంగా ఉపయోగించుకోవాలో వాటిపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ డివిజన్లో ఉన్న సర్పంచ్లందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# శాత్రాజుపల్లి అంగన్వాడి స్కూల్లో అక్షరాభ్యాసాలు అన్న ప్రసాన కార్యక్రమం

## ముఖ్య అతిథులుగా1, 2వ వార్డు కౌన్సిలర్లు సంగ హన్మవ్వ స్వామి ఏనుగు జ్యోతి తిరుపతి రెడ్డి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ మున్సిపల్ పరిధిలో శాత్రాజుపల్లి అంగన్వాడి స్కూల్లో అన్నప్రసన్న అక్షరాభ్యాసాలు కార్యక్రమం జరిగింది ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ అంజమ్మ ఆదేశాల మేరకు ముఖ్య అతిథిగా1, 2 వార్డు కౌన్సిలర్లు సంగ హన్మవ్వ స్వామి ఏనుగు జ్యోతి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు ఐదు నెలలు నిండిన చిన్నారులకు పౌష్టికాహారంతో కూడిన తొలి ముద్దను తినిపించి అన్నప్రాశన చేశారు. అదేవిధంగా, గర్భిణీలకు సాంప్రదాయబద్ధంగా శ్రీమంతం నిర్వహించి, పండ్లు, పూలు మరియు పౌష్టికాహార కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తల్లీబిడ్డల ఆరోగ్యమే సమాజానికి శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తూ చిన్నారుల బరువును ప్రతిరోజూ రికార్డుల్లో నమోదు చేస్తూ, వారి ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. మూడు నెలలు నిండిన గర్భిణీలందరూ తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. గర్భిణీలకు అవసరమైన ఆరోగ్య జాగ్రత్తలను వివరించడంతో పాటు, వారికి బలవర్ధకమైన ఆహారాన్ని ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోందని గుర్తుచేశారు అక్షరాభ్యాసాలు నిర్వహించినారు మరియు ఐసిడిఎస్ ద్వారా పిల్లల కు యూనిఫాం డ్రెస్సులు కౌన్సిలర్ల చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు జ్యోతి అరుణ లక్ష్మినర్సమ్మ ఏఎన్ఎం శ్రీలత ఆశ వర్కర్ వసంత పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యతోపాటు నైపుణ్యతతో కూడిన చదువులు అవసరం

## కోటగిరి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్

**కోటగిరి, మార్చి 7, నీలగిరి వార్త ప్రతినిధి.**

విద్యార్థులకు నైపుణ్యతతో కూడిన చదువులు అవసరమని కోటగిరి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ అన్నారు శనివారం కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ వేద హైస్కూల్లో సైన్స్ ఫెయిర్ ఆయన ప్రారంభించారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను తిలకించారు వివిధ అంశాలపై విద్యార్థుల రూపొందించిన ప్రదర్శనలను తిలకించిన ఆయన పలు ప్రశ్నలను అడిగి సమాధానాలు తెలుసుకున్నారు మిషన్ భగీరథ రాకెట్ లాంచింగ్ సోలార్ వ్యవస్థ నెలలు వాటి స్వభావం వ్యవసాయం పంటల ఉత్పత్తులు మానవ జీర్ణ వ్యవస్థ కిడ్నీ పనితీరు సుమారు 150 ప్రదర్శనలను విద్యార్థులు తయారు చేశారు వాటిని పరిశీలించిన ఆయన భావితరాలకు సైన్స్ పట్ల అవగాహన కలిగించడం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు భట్టి విధానం చదువుల కన్నా కొత్త ఇన్నోవేషన్ తయారీ విధానాల ద్వారా చదువుతూ విద్యార్థులను భావిశాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉంది అన్నారు నైపుణ్యతలేని చదువుల వల్ల భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోలేక పోతారు అని ఆయన అన్నారు అనంతరం ఆయనను పాఠశాల తరఫున ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తెల్ల రవికుమార్ ప్రిన్సిపాల్ తెల్ల అక్షర అధ్యాపక బృందం నఫీజ్, సాయి, పవన్, నాగరాజు, భరత్, రేష్మ, చంద్రకళ, సురేఖ, గంగాసాగరి, సునీత, తదితరులు పాల్గొన్నారు.



# మహిళల ప్రతిభకు వేదికగా మారిన అంతర్గాం తాసిల్దార్ కార్యాలయం..!!

## మహిళలు సమాజ అభివృద్ధికి బలమైన శక్తి

## తాసిల్దార్ తూము రవీందర్ పటేల్

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: మార్చ్ 7:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అంతర్గాం తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, అంతర్గాం తహసీల్దార్ తూము రవీందర్ పటేల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం సందడిగా సాగింది. కార్యాలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపిస్తూ కళకళలాడింది. మహిళల ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో పలు రకాల వినోదాత్మక ఆటలు, పాటల పోటీలు ఏర్పాటు చేశారు. ఈ పోటీల్లో కార్యాలయ మహిళా సిబ్బందితో పాటు స్థానిక మహిళలు, విలేకరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలలో విజయం సాధించిన వారికి బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. కార్యక్రమంలో భాగంగా మహిళలను ప్రత్యేకంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. సమాజంలో మహిళలు పోషిస్తున్న కీలక పాత్రను గుర్తిస్తూ వారికి శాలువాలు కప్పి ఘనంగా గౌరవించారు. ఈ సందర్భంగా మాట్లాడిన తహసీల్దార్ తూము రవీందర్ పటేల్ మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా ప్రధాన బలమని పేర్కొన్నారు. నేటి కాలంలో మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయాలు సహా అనేక రంగాలలో ముందంజలో నిలుస్తున్నారని తెలిపారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం, వారికి గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. మహిళా దినోత్సవం వంటి కార్యక్రమాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏకాంబరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టిటిఎస్, మల్యాల తిరుపతి డిటి, శైలజ ఎంపీఎస్ఓ, వంగూరు త్రివేణి సీనియర్ సహాయకులు, గిరిధర్, రమేష్, శ్రీమన్, జిపిఓలు పోషాలు, సుమలత, శంకర్, రాజ్ కుమార్, శ్రీనివాస్, వినోద, పుష్పలత, శ్రీనివాస్ జూనియర్ సహాయకులు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, ఉపాధ్యాయినీలు తదితరులు పాల్గొన్నారు. మహిళల ఉత్సాహం, పోటీల సందడితో కార్యక్రమం ఆనందభరిత వాతావరణంలో ముగిసింది.





## రాజీవ్ యువ వికాసం పథకం పేరుతో గొప్పగా ప్రకటనలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, బడ్జెట్‌లో కనీస నిధులు కేటాయించలేదు

భూక్యా గబ్బర్ సింగ్, చందుర్తి మండలం యూత్ అధ్యక్షుడు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం భూక్య గబ్బర్ సింగ్, చందుర్తి మండలం యూత్ అధ్యక్షుడు మాట్లాడుతు రాజీవ్ యువ వికాసం పథకం పేరుతో గొప్పగా ప్రకటనలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, బడ్జెట్‌లో కనీస నిధులు కూడా కేటాయించకుండా యువతను దారుణంగా మోసం చేస్తోంది. అసలు ఈ పథకం ద్వారా ఎంతమందికి లబ్ధి చేకూరిందో, ఏయే జిల్లాల్లో ఎంతమందికి సహాయం అందిందో ప్రభుత్వం స్పష్టమైన శ్వేతపత్రం విడుదల చేయాలి. యువత భవిష్యత్తుతో ఆడుకుంటున్న ప్రభుత్వ తీరును మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. తక్షణమే నిధులు విడుదల చేయాలి, లేనిపక్షంలో యువత నుంచి తగిన గుణపాఠం తప్పదు. అని తెలిపారు

## పారిశుద్ధ్య మహిళ కార్మికులకు ఘన సన్మానం

పారిశుద్ధ్య మహిళ కార్మికుల సేవలు విలువైనవి.

ధర్మ టీచర్ యూనియన్ జిల్లా కన్వీనర్ సంపతి రమేష్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ధర్మ టీచర్ యూనియన్ సిరిసిల్ల జిల్లా శాఖ వేములవాడ పట్టణంలో అంబేద్కర్ నగర్ లో ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పారిశుద్ధ్య మహిళలను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మ టీచర్ యూనియన్ జిల్లా కన్వీనర్ సంపతి రమేష్ మాట్లాడుతూ సమాజంలోని మహిళా పారిశుధ్య కార్మికులు మన సమాజానికి గొప్ప సేవలు చేస్తున్నారు. సమాజంలో ఆర్థికంగా సామాజికంగా వెనుకబాటుకు గురైన ఆ మహిళ సేవలు సమాజంలో కనబడవు. పట్టణాల్లో చెత్త సేకరణ, రోడ్ల శుభ్రత, కాలువల పరిశుభ్రత, ఆసుపత్రులు లేదా కార్యాలయాల శుభ్రపరిచే పనులలో దళిత బహుజన మహిళలే పనిచేస్తున్నారు. ఈ దేశంలో మహిళల హక్కులు సాధికారత కోసం పూలే అంబేద్కర్ పోరాడారు. భారత రాజ్యాంగం ప్రతి మహిళకు గౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ధైర్యాన్ని ఇచ్చింది. అయినప్పటికీ మహిళలు ఇంకా సామాజికంగా ఆర్థికంగా వెనుకబడి ఉన్నారన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికుల హక్కుల గురించి అవగాహన కల్పించారు. ఆత్మగౌరవంతో జీవించాలని కోరారు. ధర్మ టీచర్ యూనియన్ కో కన్వీనర్ మల్యాల రామస్వామి గారు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు వారి ప్రాణాలను ఫణంగా పెట్టి సమాజం కోసం సేవ చేస్తున్నారు. వారిని ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. వారి యొక్క సేవలను ప్రభుత్వం గుర్తించి వారు ఆత్మగౌరవంగా బ్రతకాలంటే వారిని రెగ్యులరైజ్ చేయాలని, వారికి నిరంతరం ఆరోగ్య పరీక్షలు చేస్తూ ఎప్పటికప్పుడు తగిన మెడిసిన్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంపతి రమేష్ , మల్యాల రామస్వామి, అక్కెనపల్లి కమలాకర్, బాలే రంజిత్ కుమార్, జింక శ్రీధర్, దికొండ విజయ్ కుమార్ పాల్గొన్నారు.




## రైతుల పంట పొలాలకు నీటి విడుదల

ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని గుడి చెరువు తూము నుండి వేములవాడలో గల పంట పొలాలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో అధికారులు నీటిని విడుదల చేశారు ఈ సందర్భంగా మిడ్ మానేరు నుండి చెరువులోకి నీటిని లిఫ్ట్ చేయాలని, అలాగే గుడి చెరువు నుండి లక్ష్మీపూర్ పంట పొలాలకు నీటిని విడుదల చేయాలని అధికారులకు ప్రభుత్వ విప్ ఆదేశాలు జారీ చేశారు ఇచ్చట మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు వైస్ చైర్మన్ నరాల శేఖర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ కౌన్సలర్లు కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# రాజన్న సిరిసిల్లలో నూతనంగా నిర్మించనున్న కోర్టు భవనానికి శంకుస్థాపన

ప్రజలకు మెరుగైన న్యాయ సేవలు అందించేందుకు ఆధునిక కోర్టు భవనం నిర్మాణం











శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

హైకోర్టు న్యాయమూర్తులకు స్వాగతం పలికిన కలెక్టర్, ఎస్పీ

కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లాలో నూతన కోర్టు భవన నిర్మాణానికి వర్చువల్ విధానంలో శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేషన్ కుమార్ సింగ్‌పాల్గొని శంకుస్థాపన చేశారు జిల్లా న్యాయ వ్యవస్థ బలోపేతానికి మరో కీలక అడుగు5 ఎకరాల విస్తీర్ణంలో రూ.81 కోట్ల 60 లక్షల వ్యయంతో కోర్టు భవనం నిర్మాణం భవనంలో 12 రకాల న్యాయస్థానాలు ఏర్పాటు చేయనున్న అధికారులు ఒక్కో అంతస్తు 21 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణం విశాలమైన కోర్టు హాళ్లు, ప్రత్యేక వాష్‌రూమ్‌లు, వెయిటింగ్ హాళ్లు ఏర్పాటు కనీసం 300 కార్లకు పార్కింగ్ సౌకర్యంతో ఆధునిక కోర్టు భవనం నిర్మాణం కోర్టు భవనం నిర్మాణంతో న్యాయ సేవలు మరింత వేగవంతం కానున్నాయి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నీరజ మరియు జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాంజీ, జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ విజయసేన్ రెడ్డి, జస్టిస్ నందికొండ నర్సింగరావు, జస్టిస్ ఇవి వేణుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్ జిల్లాలోని రెండు నియోజకవర్గాల న్యాయమూర్తులు పుష్పలత, రాధిక జైస్వాల్ పి లక్ష్మణ చారి, ప్రవీణ్ కుమార్, న్యాయవాదుల సంఘం సిరిసిల్ల వేములవాడ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు, సదానందం సీనియర్ జూనియర్ న్యాయవాదులు మున్సిపల్ చైర్మన్ పాలక వర్గం కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు అధికారు లు పోలీసు సిబ్బంది కోర్టు సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# చావు అంచుల్లో ఉన్న వ్యక్తికి 'డయల్ 100' రూపంలో ప్రాణదాతలైన భిక్నూర్ పోలీసులు
















- రియల్ హీరోస్ ఇన్ ఖైకీ: డయల్ 100 కాల్‌తో ఒక నిండు ప్రాణం సేఫ్!

- డయల్ 100 - ఆపదలో ప్రాణదాత: ప్రాణాలు కాపాడిన భిక్నూర్ బ్లూ కోల్ట్స్ సిబ్బందిని రివార్డుతో అభినందించిన జిల్లా ఎస్పీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త

రాత్రి సమయాన నిశ్శబ్దంగా ఉన్న వాతావరణాన్ని చీలుస్తూ డయల్ 100 నుండి ఒక ఫోన్ కాల్ మోగింది, కానీ అవతలి నుంచి వినిపించింది సాధారణ మాటలు కావు.. "బ్రతకాలని లేదు, ఇదే నా చివరి కాల్" అంటూ భిక్నూర్‌కు చెందిన భగవాన్ ఆవేదనతో నిండిన గొంతుతో ఆత్మహత్య హెచ్చరిక చేయడంతో విధుల్లో ఉన్న బ్లూ కోల్ట్స్ కానిస్టేబుళ్లు వినయ్ కుమార్, రామాంజనేయులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. మృత్యువు సెకన్ల దూరంలో ఉందని గ్రహించిన ఆ ఖాకీ వీరులు, బాధితుడిని ఫోన్ మాటలతో ఓదారుస్తూనే మెరుపు వేగంతో లొకేషన్‌ను ట్రాక్ చేసి నిమిషాల వ్యవధిలో సంఘటన స్థలానికి చేరుకోగా, అక్కడ తన కొడుకు లోపల గడియ పెట్టుకున్నాడని ఆ తల్లి రోదిస్తున్న దృశ్యం వారిని కలిచివేసింది; ఏమాత్రం ఆలస్యం చేయకుండా ప్రాణాలకు తెగించి తలుపులు బద్దలుకొట్టి లోపలికి దూసుకెళ్లిన పోలీసులు, అప్పటికే దూలానికి ఉరివేసుకుని వేలాడుతున్న ఆ వ్యక్తిని భుజాలపైకి ఎత్తి పట్టుకుని, చున్నీని కోసి కిందకు దించి, తక్షణమే సీపీఆర్ చేస్తూ ఆగిపోతున్న గుండెపై ఒత్తిడి కలిగించి తిరిగి ఊపిరి పోశారు. చావు అంచుల్లో ఉన్న వ్యక్తిని సమయస్ఫూర్తితో కాపాడి ఆసుపత్రికి తరలించిన భిక్నూర్ పోలీసుల సాహసం, "పోలీస్ అంటే కేవలం చట్టం మాత్రమే కాదు, ఆపదలో ప్రాణం పోసే దైవం" అని మరోసారి చాటిచెప్పింది వెంటనే 108 అంబులెన్స్‌లో కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం అతను కోలుకుంటున్నాడు. ఆపదలో ఉన్నప్పుడు '100'కు కాల్ చేస్తే ప్రాణాలు నిలుస్తాయని ఈ సంఘటన మరోసారి నిరూపించింది నిన్న రాత్రి భిక్నూర్‌లో 'డయల్ 100' కాల్‌కు మెరుపు వేగంతో స్పందించి, ఉరివేసుకుంటున్న వ్యక్తిని ప్రాణాపాయం నుంచి రక్షించిన బ్లూ కోల్ట్స్ కానిస్టేబుళ్లు వినయ్ కుమార్, రామాంజనేయులు లను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర జిల్లా కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. మృత్యువుతో పోరాడుతున్న బాధితుడిని కిందకు దించి, తక్షణమే సీపీఆర్ నిర్వహించి పునర్జన్మ ప్రసాదించిన వీరి సమయస్ఫూర్తిని కొనియాడుతూ, ఎస్పీ వారికి నగదు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గామాట్లాడుతూ.. ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలవడమే పోలీస్ వ్యవస్థ అసలు సిసలైన కర్తవ్యమని, ఇలాంటి అంకితభావం కలిగిన అధికారుల వల్ల శాఖకు మంచి పేరు వస్తుందని పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో ప్రజలు ధైర్యంగా '100' నంబర్‌కు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని, అదే సమయంలో ఆత్మహత్య వంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రాణాలను కాపాడే ఇలాంటి అత్యవసర సేవలను అనవసర విషయాలకు కాల్ చేసి దుర్వినియోగం చేయవద్దని జిల్లా ప్రజలను కోరారు. అదేవిధంగా బిక్నూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మరియు సిబ్బందిని అభినందించగా, ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్ కూడా పాల్గొన్నారు.

# నారాయణ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు మూడు డాబాల వీధిలో నారాయణ స్కూల్ నందు 2025-26 విద్యా సంవత్సరములో సీఎన్ఏ పిఎస్ వారితో నిర్వహించబడిన కాంపిటేటివ్ ఎగ్జామ్స్ లో ఐ ఎస్ ఎస్ ఓ లో ఆల్ ఇండియా ఇండియాలో 29వ ర్యాంకు జె జాన్వీక 7వ తరగతి మరియు ఆల్ ఇండియా77వ ర్యాంకు ఎం గీతికప్రియ 3వ తరగతి సాధించి విద్యార్థులు వారి సత్తాను చాటుకున్నారు ఈ సందర్భంలో స్టేట్ టెన్త్ ఇంచార్జ్ కె సూర్య ప్రకాష్ ప్రిన్సిపల్ ఎం రాంబాబు అకాడమిక్ డే మనోహర్ ప్రైమరీ వైస్ ప్రిన్సిపాల్ వేణు విద్యార్థులను పుష్ప గుచ్చాలతో అభినందించారు ఈ సందర్భంలో ప్రిన్సిపల్ ఎం రాంబాబు పిల్లలలో కాంపిటేటివ్ స్పిరిట్ పెరగాలని భవిష్యత్తులో పిల్లలు ఎటువంటి కాంపిటేటివ్ ఎగ్జామ్స్ నిర్వహించిన ధైర్యంగా రాయగలుగుతారని తెలియజేశారు ఈ సందర్భంలో డిజీఎం రామిరెడ్డి రీజినల్ ఇన్చార్జి సురేష్ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ ప్రైమరీ కోఆర్డినేటర్ సాహిత్య ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర బృందం విద్యార్థులను అభినందించారు



# ఉత్సాహంగా జనసేన సభ్యత్వం నమోదు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరుజనసేన సభ్యత్వాలు నమోదు ద్వారా పార్టీ ని బలోపేతం చేయటం తో పాటు, ప్రతి జనసైనికునికి అండగా వుండే విధం గా ఉద్యమి జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అధినాయకుడు ఉప ముఖ్య మంత్రి పవన కళ్యాణ్ ఆదేశాలను ఆచరణ లో పెడుతు ముందుకు వెళుతున్నామని కొవ్వూరు నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి, టి.వి. రామారావు పేర్కొన్నారు. కొవ్వూరు నియోజకవర్గం లోని మూడు మండలల్లో, ఒక మున్సిపాలిటీ లోను జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కోన సాగుతోందన్నారు. దీని లో భాగంగా కొవ్వూరు పట్టణంలో గల గాయత్రీ థియేటర్ దగ్గర ఇన్చార్జ్ టీవీ రామారావు ఆధ్వర్యంలోజనసేన నాయకులు హాజరై సభత్వ నమోదు ప్రారంభించారు. పలువురు కొత్త సభ్యత్వాలు నమోదు చేయించారు పాతవి రెన్యువల్ చేశారు. సభ్యత్వాని తీసుకున్న ప్రతి జనసైనికునికి భీమా కల్పించే విధానం పార్టీ అమలు చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి కొవ్వూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జ టీవీ రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో .జనసేన పార్టీ కొవ్వూరు పట్టణ మహిళా అధ్యక్షురాలు కడదారి నవ్య కోటే చందర్ రావు కళ్ళే శ్రీను కోటే హరీష్ తదితర పాల్గొన్నారు.



# కార్యకర్తకు అండగా జనసేన పార్టీ

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి జనసేన సభ్యత్వాలు నమోదు ద్వారా పార్టీ ని బలోపేతం చేయటం తో పాటు, ప్రతి జనసైనికునికి అండగా వుండే విధం గా ఉద్యమి జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అధినాయకుడు ఉప ముఖ్య మంత్రి పవన కళ్యాణ్ ఆదేశాలను ఆచరణ లో పెడుతు ముందుకు వెళుతున్నామని కొవ్వూరు నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి, టి.వి. రామారావు పేర్కొన్నారు. కొవ్వూరు నియోజకవర్గం లోని మూడు మండలల్లో, ఒక మున్సిపాలిటీ లోను జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కోన సాగుతోందన్నారు. దీని లో భాగంగా మండల కేంద్ర మైన తాళ్లపూడి లో గ్రామ కమిటీ అధ్య క్షులు ఐతం మణికంఠ అద్వర్యం లో మండల జనసేన నాయకులు హాజరై సభత్వ నమోదు ప్రారంభించారు. సభ్యత్వాని తీసుకున్న ప్రతి జనసైనికునికి భీమా కల్పించే విధానం పార్టీ అమలు చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా కొవ్వూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జ టీవీ రామారావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పుప్పాల సత్యనారాయణ, జనసేన నాయకులు కల్లూరి సుబ్రహ్మణ్యం, మండల ప్రధాన కార్యదర్శులు దూసనపూడి రామాంజనేయులు, పోతుల దుర్గాప్రసాద్, పెద్దేవం గ్రామ అధ్యక్షుడు నామన బురయ్య, జనసేన సీనియర్ నాయకులు రాగు వీర్రాజు, సీర్ల సూర్యచంద్రం, మెన్నీ సత్తిబాబు, బరిగంటి శ్రీను, బుద్దాల గాంధీ, ప్రక్కిలంక ఉపసర్పంచ్ విత్తం నాని, వేగేశ్వరపురం గ్రామ అధ్యక్షులు దేవన సత్తిబాబు, పోచరం అధ్యక్షులు కాకర్ల సురేష్, గజ్జరం అధ్యక్షులు అవుడు కృష్ణ, జనసేన వీరమహిలా బండారు నాగ కుమారి, గంగాణకుర్తి సీతారామన్న, దూడల పోసిబాబు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు అండగా టిడిపి నాయకుడు జొన్న బాలకృష్ణ

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న 83 మంది విద్యార్థులకు పెన్స్ మరియు మెటీరియల్ అందిస్తూ వారందరికీ ఆల్ ద బెస్ట్ తెలియజేసిన కొవ్వూరు మండల టిడిపి యువత నియోజవర్గ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ కూటమి నాయకులు ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విలువైన సమయాన్ని మరియు ధనాన్ని సామాజిక సాంఘిక కార్యక్రమాలకు వెచ్చిస్తూ ముఖ్యంగా పాఠశాల అభివృద్ధికి విద్యార్థులకు తమ దైనశైలిలో మెటీరియల్ విద్యార్థులకు అండగా నిలుస్తూ బాలకృష్ణ సేవలు అనిర్వచనీయమని కొనియాడారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మెటీరియల్ అందిస్తూ స్కూల్ కి మీరు చేస్తున్న మంచి పనులకు స్కూల్ యాజమాన్యం తరఫున హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు జొన్న బాలకృష్ణ మాట్లాడుతూ మేము కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యను అభ్యసించి కష్టాలు పడి ఉన్నందున అలాంటి ఇబ్బందులను పాఠశాలల్లోని మరియు మండలాల్లో ఉన్న పేద విద్యార్థులకు అన్ని రకాలుగా సాయం అందించడం ద్వారా పే బ్యాక్ టు సొసైటీ అనే మాటకు అర్థం చేకూర్చడానికి మా ప్రయత్నం చేస్తున్నామని విద్యార్థులైన మీరందరూ 100శాతం ఉత్తీర్ణత పొందినట్లయితే ఈ స్కూల్ యొక్క పేరు ప్రతిష్టలతో పాటు విద్యార్థుల సంఖ్య కూడా పెరిగి స్కూలు యొక్క స్థాయి ఉన్నతంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలోఏఎంసి డైరెక్టర్ కొప్పాకు విజయకుమార్ టిడిపిఆర్గనైజింగ్ సెక్రటరీ చౌటుపల్లి వీర్రాజు క్లస్టర్ ఇంచార్జ పాలడుగుల శ్రీనివాస్ కొవ్వూరు మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జొన్నకూటి గంగాజలం సిద్ధగాని రాంబాబు ఎస్టీ సెల్ సెక్రెటరీ చినమత్తి వెంకన్న ఆత్కూరి నాగేంద్ర కోమటి సాయి బిజెపి నాయకులు పెరుగు పోతురాజు జనసేన నాయకులు పెరుగు శివ వాసిరెడ్డి వెంకటేష్ మడిచర్ల నాగరాజు మరియు పాఠశాల హెడ్మాస్టర్ శ్రీ ఎం ఎస్ ఎల్ ఎన్ వి రామారావు సీనియర్ ఉపాధ్యాయులు పి రవికుమార్ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు పీఎం రవికుమార్ పి మురళీధర్ గారు వి అచ్చయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు




# చిరు వ్యాపారస్తులకు అవగాహన సదస్సు

**నర్సాపురం మార్చి 7 నీలగిరి వార్తా ప్రతినిధి**

నర్సాపూర్ పురపాలక సంఘం మెప్మా విభాగం నందు ఒక కుటుంబం, ఒక వ్యాపారవేత్త కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని చిరు వ్యాపారులకు ఉద్యమ ఆధార్ రిజిస్ట్రేషన్ లు, ప్రభుత్వ పథకాలయిన పియంఈజీపీ, పియంఎఫ్ యం ఈ వంటి పథకాలు పై అవగాహన కల్పించినారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి హెప్సిబా పాల్గొని వ్యాపారాలు నిర్వహించుకొనేవారు బ్యాంక్ నందు ఏ విధమైన రుణం పొందాలి అని అంటే తప్పని సరిగా ఉద్యమి ఆధార్ రిజిస్ట్రేషన్ ఉండాలి అని అందువల్ల చిన్న వ్యాపారులు పెద్ద వ్యాపారులు అందరూ ఉద్యమి ఆధార్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అని చెప్పారు, జిల్లా పరిశ్రమల కేంద్రం ఐ పి ఓ శ్రీపతి మాట్లాడుతూ ఎం ఎస్ ఎం ఈ పథకాలు పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మెప్మా సిఎంఎం రత్నాకర్, సి ఓ కృష్ణ ప్రసాద్, టి ఎల్ ఎఫ్ ప్రెసిడెంట్ శ్రీమతి బి.చిన్నాయమ్మ సీక్రెటర్ ఆకుల ఉమా మరియు సభ్యులు జిలా పరిశ్రమల కేంద్రం కార్యాలయ అధికారులు అరుణ కుమార్ పాల్గొన్నారు.




# 1154వ రోజుకు చేరిన లయన్స్ క్లబ్ ఉచిత భోజన పథకం

**తాళ్లరేవు, మార్చి 7 నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లరేవు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కె లక్ష్మయ్య బ్రహ్మార్పణ్ లయన్స్ ఉచిత అభాగ్యుల భోజన పథకం 1154వ రోజుకు చేరుకుంది. అందులో భాగంగా శనివారం అన్నదాత క్లబ్ జిఇటి కోఆర్డినేటర్ బిళ్లకుర్తి శ్రీనివాస రెడ్డి, విజయ లావణ్య పెళ్లిరోజు సందర్భంగా కుమారుడు జయ వివేక్ రెడ్డి, కోడలు సత్య పావని, మనవరాలు నిర్వి లాశ్రీత అభాగ్యులకు భోజనాలు, రొట్టెలు, మజ్జిగను ఏర్పాటు చేశారు. దాతలకు కోరంగి శ్రీ కురంగేశ్వర, గొల్లపాలెం, తాళ్ళరేవు లయన్స్ క్లబ్ ప్రతినిధులు అభినందనలు తెలిపారు.



# జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమని కి సత్తిబాబుకు అభినందనలు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా 500 పైగా సభ్యత్వాలు నమోదు చేసిన కొవ్వూరు మండలం కాపవరం గ్రామానికి చెందిన జనసేన పార్టీ కొవ్వూరు మండల మరియు కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు కు విజయవాడ పార్టీ కార్యాలయం నుండి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ పార్టీ సభ్యత్వానికి ఉదయం నుండి సాయంత్రం వరకు ఇంటింటికి వెళ్లే సభ్యతాన్ని నమోదు చేస్తున్నానని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అడుగుజాడలో నడుస్తూ పార్టీలో అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని జనసేన సభ్యత్వం ఉన్నవారికి ఐదు లక్షల ప్రమాద బీమా సదుపాయం ఉంటుందని పార్టీ సభ్యత్వం నమోదు ద్వారా పార్టీ భావజాలం ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే కాలంలో నాయకత్వాన్ని తయారు చేయించడమేజనసేన లక్ష్యం అని ఇప్పటివరకు 500కు పైగా పార్టీ సభ్యత్వాలు నమోదు చేయించానని మరిన్ని సభ్యత్వాలు చేయిస్తానని తెలియజేశారు.



# స్వర్ణాంధ్ర లో మహిళా దినోత్సవ వేడుకలు

**నర్సాపురం మార్చి 7 నీలగిరి వార్తా ప్రతినిధి**

సీతారాంపురం లో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బాలలత మల్లవరపు ఐఏఎస్ డైరెక్టర్ సి. ఎస్ .బి. ఐ ఏ ఎస్ అకాడమీ , పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మహిళ యొక్క శక్తి గురించి వివరించారు. ఈ సమాజంలో మహిళను ఎన్నో సమస్యలు చుట్టుముట్టి ఉంటాయని వాటిని కూడా వారి యొక్క శక్తితో జయించాలని సూచించారు. ఈ ప్రపంచంలో దృఢమైన లోహం ఏది అంటే అది మహిళ అని ఆవిడ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుమారి బ్రీజీష సీనియర్ మేనేజర్ బ్యాంక్ ఆఫ్ బరోడా ,కళాశాల చైర్మన్ కొండవీటి వెంకట సత్యనారాయణ, కోశాధికారి కే వెంకటేశ్వర స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, మేనేజ్మెంట్ సభ్యులు టీవీ వి ప్రసాద్ , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ గోపీచంద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ విస్సా మాణిక్యాలరావు, ఎమ్. వి.కృష్ణ మోహన్ మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.




# క్యాన్సర్ గుర్తించేందుకు వైద్య పరీక్షలు

**తాళ్లరేవు, మార్చి 7 నీలగిరి వార్తా ప్రతినిధి**

గర్భ ముఖద్వారా క్యాన్సర్, నోటి క్యాన్సర్ వంటి వ్యాధులను గుర్తించేందుకు అంగన్వాడీలకు శనివారం గాడిమొగ పిహెచ్సిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పి.హెచ్.సి. వైద్యాధికారి ఎన్.శ్యామల పలువురికి వైద్య పరీక్షలు చేసి మాట్లాడారు. నాన్ కమ్యూనికల్ డిసీజెస్ (ఎన్.సి.డి.) స్క్రీనింగ్ లో భాగంగా 14 సంవత్సరాలు పూర్తి అయి, 15 సంవత్సరాల లోపు ఉన్న విద్యార్థినిలకు, పుచ్చు పళ్ళు ఉన్నవారికి, పొగ త్రాగే అలవాటు ఉన్న వ్యక్తులలో నోటిలో ఉన్న నల్ల, తెల్ల మచ్చలను గుర్తించేందుకు పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్ స్వయంగా గుర్తించే విధంగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలలో గుర్తించిన రోగులను కాకినాడ జిజిహెచ్ కు పంపనున్నట్లు తెలిపారు. క్యాన్సర్ రాకుండా హెచ్.పి.వి. వ్యాక్సిన్ వేయనున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలలు, ఆయా గ్రామాల్లోనూ వైద్య బృందం గత సెప్టెంబర్ నెల నుంచి ఈ పరీక్షలు చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కనకరత్నం, పలువురు అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

